జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

నిజామాబాద్ మంగళవారం 7 జూలై 2026 సంపుటి : 16 సంచిక : 147 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం సూర్యోదయం: 5:31 ၊ సూర్యాస్తమయం: 6:33 చంద్రోదయం: 11:42 ၊ చంద్రాస్తమయం: 11:30 తిథి: బహుళ సప్తమి ఉ. 8:43 వరకు, తదుపరి అష్టమి, నక్షత్రం: ఉత్తరాభాద్ర మ. 12:44 వరకు, తదుపరి రేవతి, యోగం: శోభ ఉ. 11:49 వరకు, తదుపరి అతిగండ, కరణం: బవ ఉ. 8:43 వరకు, తదుపరి బాలవ రా. 8:05 వరకు, తదుపరి కౌలవ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఎన్యూమరేషన్ పత్రాలను గడువులోగా అందించాలి

### లేదంటే ఓటర్ల ముసాయిదా జాబితాలో పేరు కోల్పోతారు

### నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి

కంఠేశ్వర్: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ పత్రాన్ని పూరిం చి, నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా బూత్ లెవల్ అధికారికి అందజేయాలని నిజామాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులందరూ విధిగా ఈనెల 24 లోగా ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, బీఎల్వోలకు అందించాలని సూచించారు. లేని పక్షంలో ఆగస్టు 5న ప్రచురించే ఓటర్ల ముసాయిదా జాబితాలో పేరు కోల్పోతారని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తేలికగా తీసుకోకూడదని, అధికారులు ఎంత పెద్ద హోదాలో, ఏ స్థాయిలో ఉన్నా ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఎన్యూమరేషన్ ఫారం అందించాల్సిందే అని పేర్కొన్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తించే మండల స్పెషల్ ఆఫీసర్‌ను ఎంపిక చేసి తగిన ప్రో త్సాహం అందజేస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రెయి నీ కలెక్టర్ సురేశ్, డీఆర్వో గీత, జడ్పీ సీఈవో సాయాగౌడ్, డీఆర్డీవో సాయన్న, డీపీవో శ్రీనివాస్‌రావు, ఏసీపీ ప్రకాశ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 20వేల పోస్టులతో ‘పోలీసు’ నోటిఫికేషన్ ఇవ్వాలి

### అభ్యర్థుల వయో పరిమితి పెంచాలి

### నిరుద్యోగ యువత డిమాండ్

### తెలంగాణ సామాజిక ఫ్రంట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

**కంఠేశ్వర్**




ఉద్యోగాల నోటిఫికేషన్‌లో కానిస్టేబుల్ పోస్టుల సంఖ్యతోపాటు అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితిని పెంచాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. సోమవారం తెలంగాణ సామాజిక ఫ్రంట్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ‘నిరుద్యోగ యువతకు న్యాయం చేయండి.. నియామకాలను చేపట్టండి.. నిరుద్యోగుల భవిష్యత్తును కాపాడండి.. ’ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు మాట్లాడుతూ.. పోలీస్ కానిస్టేబుళ్ల అభ్యర్థుల గరిష్ఠ వయోపరిమితి 36 సంవత్సరాలకు పెంచాలని, ఉద్యోగ నియామకాలు ఐదు వేలు కాకుండా కనీసం 20 వేల పోస్టులతో పోలీస్ నియామక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 15 లక్షల మంది యువకులు పోలీసు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్నారని తెలిపారు. నిరుద్యోగులకు అండగా ఉంటామని, నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. వెంటనే హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## రేషన్ బియ్యంలో నూకలు!

### ఆందోళనలో లబ్ధిదారులు

### జూలైలో పంపిణీ చేస్తున్న బియ్యంలో 60శాతం నూకలే

### పట్టించుకోని సంబంధిత అధికారులు



**వేల్పూర్**

రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న సన్నబియ్యంలో నూకలు రావడంతో వాటిని డీలర్లు పంపిణీ చేస్తున్నారు. మండలంలోని అన్ని రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న సన్నబియ్యంలో నూకలు రావడంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉచిత బియ్యం పంపిణీలో క్షేత్రస్థాయిలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతున్నా, పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపిస్తున్నారు. జూలైలో పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో 60శాతం నూకలు ఉండడంతో లబ్ధిదారులు.. కొన్నిచోట్ల రేషన్ డీలర్లను నిలదీస్తున్నారు. దీంతో తాము చేసేదేమీలేదని, తమకు సరఫరా చేస్తున్న బియ్యాన్నే పంపిణీ చేస్తున్నట్లు డీలర్లు చెబుతున్నారు. పేదలకు నాణ్యతలేని బియ్యం పంపిణీ చేస్తున్నా, క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. నూకలు రావడంతో వాటిని తినలేక, బయట దుకాణాల్లో సన్న బియ్యం కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



## భోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థత

నస్రుల్లాబాద్, జూలై 6: బీర్కూర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల, కళాశాలలో ఆదివారం రాత్రి భోజనం వికటించి 17 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని బాన్సువాడ దవాఖానకు తరలించి, చికిత్స అందించారు. 16మందిని డిశ్చార్జి చేయగా, ఒక విద్యార్థి చికిత్స పొందుతున్నాడు. పాఠశాలలో 498 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆదివారం రాత్రి భోజనంలో అన్నం, చిక్కుడుకాయ కరీ, సాంబార్, బటర్ మిల్క్ వడ్డించారు. భోజనం అనంతరం 17 మంది విద్యార్థులకు వాంతులు, విరేచనాలు కావడంతో.. 12 మందిని వెంటనే 108 అంబులెన్సులో బాన్సువాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సోమవారం ఉదయం మరో ఐదుగురు విద్యార్థులను దవాఖానకు తీసుకెళ్లారు. 16 మంది విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉండడంతో వారిని డిశ్చార్జి చేశామని, ఒక విద్యార్థి చికిత్స పొందుతున్నట్లు బీర్కూర్ పీహెచ్‌సీ డాక్టర్ శ్రీలేఖ తెలిపారు. పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుచేసి విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు అస్వస్థత గురైన విషయం తెలుసుకున్న బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి సోమవారం రాత్రి పాఠశాలను సందర్శించారు. వంట గదిలో ఆహార తయారీ, నిల్వ, పరిశు భ్రత ప్రమాణాలను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులు కలిసిన వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఘటనకు గల కార ణాలపై సమగ్ర విచారణ చేపట్టి, నివేదిక ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. ఆర్సీవో సత్యనాథ్ రెడ్డి, తహసీల్దార్ సవాయి సింగ్, ఎంపీడీవో శ్రీనిధి కూడా పాఠశాలను సందర్శించారు. బాన్సువాడ, జూలై 6: బాన్సువాడ దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థులను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ అంజిరెడ్డి సూచించారు.మున్సిపల్ కౌన్సిలర్ మక్బూల్, , లక్ష్మణ్, కాసుల బాబు ఉన్నారు.

# అంచనాకొచ్చారు... ఆలోచన మార్చారు

హైదరాబాద్

ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో మాక్ సీట్ల కేటాయింపు తర్వాత వేగంగా ఆప్షన్లు మారుతున్నాయి. ఒక్క రోజులోనే 36 లక్షలకుపైగా ఆప్షన్లను విద్యార్థులు మార్చుకున్నారు. మార్పులు, చేర్పులకు మంగళవారం వరకూ గడువు ఉంది. ఇది ముగిసే నాటికి ఆప్షన్ల మార్పు మరో పది లక్షలు పెరిగే అవకాశం ఉంది. కొంతమం ది విద్యార్థులు ఆప్షన్లు పెంచుతున్నారు. ఇంకొంతమంది తీసివేస్తున్నారు. ప్రధానంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, అనుబంధ ఎమర్జింగ్ బ్రాంచీల్లోనూ ఈ తేడా కన్పిస్తోంది. సివిల్, మెకానికల్, ఈఈఈ విద్యార్థుల్లో వేగం నిలకడగానే ఉంది. ఇవే బ్రాంచీలు కావాలని ఎంపిక చేసుకున్న విద్యార్థులు మార్పులకు ఇష్టపడటం లేదు. మెరుగైన కాలేజీ వైపే వాళ్లు చూస్తున్నారు. తొలి దశ కౌన్సెలింగ్‌కు రాష్ట్రవ్యాప్తంగా 89,785 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మొత్తంగా 55,14,891 ఆప్షన్లు అందాయి. సాంకేతిక విద్యామండలి ఈ నెల 4న మాక్ సీట్ల కేటాయింపు వెల్లడించింది. 175 కాలేజీల్లో 88,053 సీట్లు అందుబాటులో ఉంటే, 79,313 సీట్లను మాక్ ద్వారా కేటాయించారు. ఇంకా 8740 సీట్లు మిగిలిపోయాయి. అయితే ఎక్కువ మంది కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సులకే ఆప్షన్లు ఇచ్చారు. సీఎస్ఈ అనుబంధ ఎమర్జింగ్ కోర్సుల్లో 62,509 సీట్లు ఉంటే, 58,052 సీట్లు భర్తీ అయ్యాయి. వీటిలో 4,457 సీట్లు మిగిలిపోయాయి. ఇప్పుడీ సీట్లు ఎక్కడ మిగిలిపోయే అవకాశం ఉందనే దానిపై ఇతర బ్రాంచీల్లో సీట్లు వచ్చిన విద్యార్థులు దృష్టి పెట్టారు. తమకన్నా పెద్ద ర్యాంకు వచ్చినా మంచి కాలేజీలో సీటు కోల్పోయిన విద్యార్థులు కాలేజీలు, బ్రాంచీల ఆప్షన్లు మార్చుకుంటున్నారు. ఇదే క్రమంలో 50 వేలపైన ర్యాంకు వచ్చినా అవగాహన లేకుండా 5 వేల లోపు కటాఫ్ ఉన్న కాలేజీలకు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో ఇష్టం లేని బ్రాంచీల్లో సాధారణ కాలేజీల్లో సీట్లు వచ్చాయి. మాక్ తర్వాత వాళ్లు కూడా వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ఆప్షన్లు మార్చుకుంటున్నారు.



**కాలేజీనా? బ్రాంచ్‌నా?**

మాక్ సీట్ల కేటాయింపు తర్వాత విద్యార్థులు పలు అంశాలపై అధ్యయనం మొదలు పెట్టారు. నిపుణులు, అధ్యాపకులు, కౌన్సెలింగ్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. వెబ్‌సైట్ ద్వారా శోధిస్తున్నారు. దీంతో మంచి కాలేజీలో సీటు వస్తే బ్రాంచీకి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఫలానా కాలేజీల్లో సీఎస్ఈ రాదని తెలిసినప్పటికీ, తర్వాత శ్రేణిలో ఈసీఈ లేదా సివిల్ బ్రాంచీలను ఎంచుకుంటున్నారు. ఇలా మారిన ఆప్షన్లు

# ఎవరిది నిజం... తెలంగాణ అప్పుల ఎంత

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల లెక్కలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ యుద్ధం ముదిరింది. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపిస్తుంటే, మరోవైపు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమే రికార్డు స్థాయిలో అప్పులు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతోంది. అసలు రాష్ట్ర అప్పులు రూ.1.86 లక్షల కోట్లా? లేక రూ.8.21 లక్షల కోట్లా? అనే గందరగోళం ప్రజల్లో నెలకొంది. ఇరు పార్టీలు సాక్ష్యాధారాలు, ఆర్బీఐ లెక్కలను తెరపైకి తెస్తూ తామే కరెక్ట్ అని వాదిస్తున్నాయి.మాజీ ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ఆర్బీఐ గణాంకాలను, స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో చేసిన ప్రకటనలను ఉటంకిస్తూ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన వాదన ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు భారీగా అప్పులు చేసింది. మంత్రి జూపల్లి కృష్ణారావు వాట్సాప్ లేఖ ప్రకారం ఈ అప్పు రూ.1,77,058 కోట్లు కాగా, 2026 జూన్ 30 నాటికి ఆర్బీఐ అధికారిక లెక్కల ప్రకారం అది రూ.1,86,067 కోట్లకు చేరింది. వివిధ మార్గాల ద్వారా ఈ ప్రభుత్వం మొత్తంగా రూ.4.5 లక్షల కోట్ల వరకు అప్పులు చేసిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో నేరుగా తీసుకున్న రుణాలు, ప్రభుత్వ గ్యారెంటీతో పొందిన కార్పొరేషన్ రుణాలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల కోట్లు మాత్రమేనని అసెంబ్లీ వేదికగా తాము నిరూపించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. 2026 మార్చి 18న అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఎఫ్ఆర్‌బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రాష్ట్ర అప్పులు రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని, మరి ఇప్పుడు డిప్యూటీ సీఎం ఏకంగా రూ.8.21 లక్షల కోట్లు అని ఏ విధంగా చెప్తారని హరీశ్‌రావు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు సందర్భాన్ని బట్టి అబద్ధపు లెక్కలు మారుస్తున్నారని ఆయన విమర్శించారు.మరోవైపు డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బీఆర్ఎస్ ఆరోపణలను పూర్తిగా తిప్పికొట్టారు. గత ప్రభుత్వం అబద్ధాల పునాదులపై నడిచిందని, సోషల్ మీడియా వేదికగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ బ్యాంకులు, సంస్థలు, కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన రుణాలు, చెల్లించాల్సిన బకాయిలు అన్ని కలిపి రాష్ట్రంపై ఏకంగా రూ.8,21,651 కోట్ల భారీ భారాన్ని మోపిందిని చెప్పారు. గత ప్రభుత్వం దాదాపు 10 శాతం వరకు అధిక వడ్డీకి అడ్డగోలుగా రుణాలు తెచ్చిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక రూ.34 వేల కోట్లుగా ఉన్న వార్షిక వడ్డీ భారాన్ని ప్రణాళికాబద్ధంగా రూ.11 వేల కోట్లకు తగ్గించామని, ఇప్పటికే రూ.2.08 లక్షల కోట్ల పాత అప్పుల బకాయిలను చెల్లించామని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలను పరిశీలిస్తే, లెక్కల వైరుధ్యం ఎక్కడ వస్తోందో స్పష్టమవుతుంది. బీఆర్ఎస్ కేవలం బడ్జెట్ పరిధిలోని అప్పులు, ఎఫ్ఆర్‌బీఎం పరిమితులను మాత్రమే ప్రామాణికంగా చూపిస్తోంది. అందుకే వారి లెక్క రూ.3.47 లక్షల కోట్ల నుంచి రూ.4.17 లక్షల కోట్ల మధ్య ఉంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బడ్జెటేతర రుణాలు, అంటే



కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టుల కోసం వివిధ కార్పొరేషన్ల పేరిట తెచ్చిన అప్పులు, సివిల్ సప్లైస్ బకాయిలు, పవర్ డిస్కామ్‌ల నష్టాలు, ఇతర పెండింగ్ బిల్లులన్నింటినీ కలిపి సుమారు రూ.8.21 లక్షల కోట్లుగా లెక్కిస్తోంది. సాంకేతికంగా ఆర్బీఐ నిబంధనల ప్రకారం నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో ఉన్న అప్పుల విషయంలో బీఆర్ఎస్ చూపిస్తున్న రూ.1.86 లక్షల కోట్ల తాజా అప్పుల గణాంకాలు, గత అంచనాలు వాస్తవమే అయినప్పటికీ.. కార్పొరేషన్ల గ్యారెంటీల ద్వారా రాష్ట్రంపై పడిన పరోక్ష అప్పుల భారాన్ని పరిగణనలోకి తీసుకుంటే కాంగ్రెస్ చెబుతున్న రూ.8.21 లక్షల కోట్ల సంఖ్య కూడా వాస్తవ ఆర్థిక భారాన్ని ప్రతిబింబిస్తోంది.

**2014 జూన్ 2న రూ.72,658 కోట్ల అప్పు**

మొదటగా, 2014 జూన్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పుడు, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం జనాభా ప్రాతిపదికన తెలంగాణ వాటాగా వచ్చిన ప్రారంభ అప్పు రూ.72,658 కోట్లు. అప్పట్లో తెలంగాణ మిగులు బడ్జెట్ కలిగిన రాష్ట్రంగా పటిష్టమైన ఆర్థిక స్థితితో ప్రస్థానాన్ని ప్రారంభించింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేళ్ల పాలన ముగిసి, డిసెంబర్ 2023లో వారు దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పులు ఊహించని స్థాయికి చేరాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అధికారిక శ్వేతపత్రం ప్రకారం.. బడ్జెట్ రుణాలు, ప్రభుత్వ గ్యారెంటీలతో కార్పొరేషన్లు కాళేశ్వరం, పవర్ ఫైనాన్స్ వంటివి తెచ్చిన బడ్జెటేతర రుణాలు అన్నీ కలిపి మొత్తం అప్పు రూ.6,71,757 కోట్లకు చేరింది.ఇక గత రెండున్నరేళ్లుగా అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత అప్పు చేసిందనే దానిపై ఇరు పార్టీల మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. మార్చి 2026 బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సర్వే 2026 నివేదిక ప్రకారం.. డిసెంబర్ 2025 నాటికి తెలంగాణ రాష్ట్రం , దాని అనుబంధ సంస్థల మొత్తం అప్పుల భారం రూ.8 లక్షల కోట్లకు చేరింది. అంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్ల కాలంలో రాష్ట్రం , దాని కార్పొరేషన్ల ద్వారా సుమారు రూ.3,19,179 కోట్ల కొత్త రుణాలను సేకరించారు.

**పాత అప్పులు తీర్చామంటున్న కాంగ్రెస్**

ఇక్కడే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ముఖ్యమైన ఆర్థిక పద్దును తెరపైకి తెస్తోంది. తాము తెచ్చిన రూ.3.19 లక్షల కోట్ల రుణాలలో సింహభాగం సొమ్మును పాత అప్పులు తీర్చడానికే ఉపయోగించామని ప్రభుత్వం చెబుతోంది. గడిచిన రెండేళ్లలో పాత అప్పుల అసలు, వడ్డీల రూపంలో ఏకంగా రూ.3,04,202 కోట్లను తిరిగి చెల్లించినట్లు అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇందులో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గతంలో తెచ్చిన రూ.44,000 కోట్ల రుణాల క్లియరెన్స్ కూడా ఉంది.తెలంగాణ రాష్ట్రంపై నేడు ఉన్న సర్వసమ్మతమైన, అధికారికమైన మొత్తం అప్పుల భారం రూ.8 లక్షల కోట్లు. రాజకీయ నేతలు కేవలం పబ్లిక్ డెట్ ప్రస్తుతం సుమారు రూ.5.03 లక్షల కోట్లు మాత్రమే చూపిస్తున్నారు. కానీ కార్పొరేషన్ల గ్యారెంటీ అప్పులను కూడా కలిపితేనే అసలైన రూ.8 లక్షల కోట్ల నిజం బయటపడుతుంది. గత ప్రభుత్వం భారీ ప్రాజెక్టుల కోసం అప్పులు చేస్తే.. ప్రస్తుత ప్రభుత్వం ఆ పాత అప్పుల రీస్ట్రక్చరింగ్ , వడ్డీలు కట్టడానికే మళ్లీ కొత్త అప్పులు చేయాల్సి వస్తోందని, ఈ చక్రబంధం నుండి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ తేరుకోవడానికి మరికొన్నేళ్లు పడుతుందని భావిస్తున్నారు.ఎవరు కరెక్ట్ అన్నది వారు ఏ అప్పులను ప్రామాణికంగా తీసుకుంటున్నారనే దానిపైనే ఆధారపడి ఉంది. ఏదేమైనా, ఈ లెక్కల లడాయి తేలాలంటే ఇరుపక్షాలు సవాళ్లకు పరిమితం కాకుండా, ఒకే వేదికపై శ్వేతపత్రాలతో బహిరంగ చర్చకు రావలసి ఉంది.

## రకింగ్ కొత్త వ్యాయమం

**హైదరాబాద్ :** ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజూ వాకింగ్ చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఇటీవల ఫిట్‌నెస్ ప్రపంచంలో 'రకింగ్ ' అనే కొత్త వ్యాయామ విధానం ట్రెండ్ అవుతోంది. సైనికులు ఎన్నో ఏళ్లుగా అనుసరిస్తున్న ఈ పద్ధతి ఇప్పుడు సాధారణ ప్రజల్లోనూ ప్రాచుర్యం పొందుతోంది. ఈ పద్ధతి పాటించడం వల్ల సాధారణ వాకింగ్ కంటే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. అసలేంటీ రకింగ్? దీనిని ఎలా చేయాలి?రకింగ్ అనేది వీపుపై బరువున్న బ్యాక్‌ప్యాక్ ధరించి నడిచే వ్యాయామం. ఇందులో శరీర సామర్థ్యానికి తగ్గట్టుగా బ్యాగ్‌లో బరువు పెట్టుకుని నిర్ణీత దూరం లేదా సమయం పాటు నడుస్తారు. ఇది కార్డియో వ్యాయామంతో పాటు కండరాలపై కూడా ప్రభావం చూపే ఫుల్ బాడీ వర్కౌట్‌గా పరిగణిస్తారు. సాధారణ వాకింగ్‌లో శరీర బరువును మాత్రమే మోస్తూ నడుస్తాం. కానీ రకింగ్‌లో అదనపు బరువును మోయాల్సి ఉండటంతో కాళ్లు, నడుము, వీపు, భుజాలు, పొత్తికడుపు కండరాలు మరింతగా పనిచేస్తాయి. దీనివల్ల శరీరం ఎక్కువ శక్తిని వినియోగించి ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేస్తుంది. అందుకే తక్కువ సమయంలోనే మంచి ఫిట్‌నెస్ ఫలితాలు కనిపించే అవకాశం ఉంటుంది.రకింగ్ వల్ల గుండె వేగం క్రమంగా పెరిగి రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

## ఈరోజు బోధన్, శాసనసభ్యులు, ప్రభుత్వ సలహాదారులు, పి ,సుదర్శన్ రెడ్డి, ఆదేశాల మేరకు,సాగు ,నీరు ,త్రాగునీరు...



**ప్రజా జ్యోతి బోధన్. జులై 6...** ఈరోజు బోధన్ మండలం బెల్లాల్ గ్రామంలో కెనాల్ వచ్చే వాటర్ కోసం,10 సంవత్సరాల నుండి,బెల్లాల్ చెరువు కెనాల్ పూడికను,తీస్తున్నారు,బడాపాడ,లక్ష్మాపూర్ ,బెల్లాల్,చెరువు వరకు, 6,ఎవీ,మీటర్లు,కెనాల్ పూడికను పరిశీలించడం,కోసం ఈరోజు, మున్సిపల్ చైర్మన్, తూము పద్మశారత్ రెడ్డి, గారు, మరియు ,మున్సిపల్ కమిషనర్, జాదవ్ కృష్ణ ,గారు, మరియు, టౌన్ ప్రెసిడెంట్, దామన్న గారు,మాజీ అధ్యక్షులు,పాషా భాయ్,యువజన అధ్యక్షులు, తలారి నవీన్,వెళ్లి పరిశీలించడం జరిగింది,

## ప్రభుత్వ హాస్టల్ సమస్యలపై ప్రజావాణిలో ఆర్డీవో కు వినతి..



**ప్రజా జ్యోతి బోధన్ జులై 6..** బోధన్ మండలంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో వినతి పత్రం ఇచ్చిన విద్యార్థి సంఘాల వారు ప్రభుత్వ గురుకుల బీసీ ఎస్సీ ఎస్టీ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి అలాగే ప్రతి గురుకుల హాస్టల్కు నైట్ వాచ్మెన్ లేదా వార్డెన్ అందుబాటులో ఉండాలి. ఎందుకంటే గతంలో బోధన్ పట్టణ కేంద్రంలో ఒక ప్రభుత్వ హాస్టల్ వాడెన్ లేని సందర్భంలో విద్యార్థులు వాదం పెట్టుకొని జరిగిన గొడవలో ఒకరు ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగింది అలాంటి చర్యలు మరోసారి పునరుద్ధం కాకుండా సంబంధిత సిబ్బంది రాత్రి వేళలో అందుబాటులో ఉండాలని ఆర్డీవోను కోరడం జరిగింది సంబంధిత అధికారులు ప్రతి నెలకు ఒకసారి తనిఖీలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది

## నరాల్లోకి హార్పిక్!..
## ఇంజెక్షన్ ఇచ్చి భర్త హత్య.. గల్ఫ్ నుంచి వచ్చిన మూడ్రోజులకే ఘోరం!



**వినాయకనగర్ :** ప్రియుడి మోజులో పడిన ఓ ఇల్లాలు భర్తను దారుణంగా హతమార్చింది. గల్ఫ్ నుంచి వచ్చిన మూడ్రోజులకే బంగ్లా పైనుంచి తోసేసింది. గాయాలతో బయటపడి దవాఖానలో చేరిన భర్తను కిరాతకంగా అంతమొందించింది. స్లైన్‌లో టాయిలెట్ క్లీనర్ కలిపి ఎక్కించడంతో అతడు చనిపోయాడు. నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకున్న ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేశ్‌కుమార్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మోపాల్ మండలం న్యాల్‌కల్‌కు చెందిన ప్రశాంత్ (35), సంధ్య దంపతులు. కుటుంబ పోషణ నిమిత్తం ప్రశాంత్ కొన్నేండ్లుగా దుబాయ్‌కి వెళ్లి వస్తున్నాడు. నిజామాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో నర్సుగా పని చేసే సంధ్యకు అనిల్‌తో పరిచయం ఏర్పడింది. ఇది కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. రెండేండ్ల తర్వాత ప్రశాంత్ గత నెల 27న దుబాయ్ నుంచి తిరిగి వచ్చాడు. అనిల్‌తో తన సంబంధాన్ని కొనసాగించేందుకు భర్తను అడ్డు తొలగించుకోవాలని సంధ్య పథకం వేసింది. తనకు పరిచయమున్న న్యాల్‌కల్ వాసి బంటితో పథకం రచించింది. జూన్ 29న ప్రశాంత్, బంటి కలిసి తమ ఇంటి దాబాపై మద్యం తాగేలా ఏర్పాట్లు చేసింది. ఫుల్లుగా మద్యం తాగిన భర్తను సంధ్య, బంటి కలిసి దాబా పైనుంచి కిందికి తోసేశారు. కానీ ప్రశాంత్ గాయాలతో బయట పడటంతో ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించారు. ఇంటికి వచ్చిన భర్త ఎక్కడ కోలుకుంటాడోనని భావించిన సంధ్య.. అడ్డు తొలిగించుకునేందుకు ఇదే సరైన సమయమని భావించింది. అతని చేతికి ఉన్న స్లైన్ క్యాన్ ద్వారా టాయిలెట్ క్లీనర్‌ను ఎక్కించింది. దీంతో పరిస్థితి విషమించి ప్రశాంత్ కన్నుమూశాడు. ప్రశాంత్ మృతికి కోడలు సంధ్యతోపాటు మరో వ్యక్తిపై అనుమానం వ్యక్తంచేస్తూ తల్లి జూన్ 30న పోలీసులను ఆశ్రయించింది. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు.. సంధ్య, బంటిని అదుపులోకి తీసుకుని విచారించగా తామే హత్య చేసినట్టు అంగీకరించారు. దీంతో వారిద్దరితోపాటు అనిల్‌ను అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు.

# ఆలయానికి కొత్తగా సీఈఓ

అయోధ్య: రామమందిర ఉద్యమాన్ని ముందుండి నడిపించిన బీజేపీ, సంఘ్ పరివార్‌లు అయోధ్య రామమందిరంలో కోట్ల రూపాయల చందా చోరీ ఉదంతంతో మసకబారిన ఆలయ ప్రతిష్ట పునరుద్ధరించేందుకు నడుంబిగించాయి. ఆలయ నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేలా కొత్తగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(సీఈఓ) పదవిని ఏర్పాటుచేయాలని సోమవారం జరిగిన శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కీలక భేటీలో నిర్ణయించారు. సీఈఓ పదవికి అర్హతలున్న వ్యక్తి ఎంపిక బాధ్యతలను ముగ్గురు సభ్యుల కమిటీకి అప్పగించారు. ఈ కమిటీలోకి సభ్యులుగా విశ్రాంత న్యాయమూర్తి ప్రమోద్ కోహ్లీ, విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ విష్ణుకాంత్ చతుర్వేది, ట్రస్టీ సురేశ్ హవారేలను తీసుకున్నారు. లక్షలాది మంది భక్తులు సమరి?పంచిన నగదు, స్వర్ణాభరణ కానుకలను కాజేసిన ఉదంతంలో నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామాచేస్తూ చంపత్ రాయ్ తీసుకున్న నిర్ణయాన్ని సోమవారం ఆలయ కాంప్లెక్స్‌లోని గెస్ట్‌హౌస్‌లో మధ్యాహ్నం మూడుగంటలపాటు జరిగిన భేటీలో ట్రస్ట్ సభ్యులు ఆమోదించారు. ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామానూ ఆమోదించారు. ప్రస్తుతం ట్రస్టీగా ఉన్న కృష్ణమోహన్‌ను తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ సమావేశంలో సభ్యులు నిర్ణయం తీసుకు న్నారు.



**ఎవరైనా వచ్చి సరిచూసుకోవచ్చు: కృష్ణమోహన్**

భేటీ తర్వాత తాత్కాలిక ప్రధాన కార్యదర్శి కృష్ణ మోహన్ మీడియాతో మాట్లాడారు. "రామమందిరానికి భారీ స్థాయిలో బంగారం, వెండి, ఇతరత్రా అత్యంత విలువైన ఆభరణాలు, వస్తుసామగ్రిని ఇచ్చిన దాతలు తామిచ్చిన విరాళాలు ఉన్నాయో లేదో సరిచూసుకునేందుకు అవకాశం కల్పిస్తాం. నగదుకాని 2,926 కానుకల సంబంధ రికార్డులు, డాక్యుమెంట్లను బహిరంగంచేస్తాం. ఎవరైనా వచ్చి వాటిని సరిచూసుకోవచ్చు. చోరీకి పాల్పడిన వారికి తగిన శిక్ష పడేలా చేస్తాం. చోరీ ఘటనతో ఆలయంపై ఆరోపణల మచ్చ పడింది. ఇలాంటివి పునరావృతంకాకుండా, మళ్లీ ప్రజల విశ్వాసం చూరగొనేలా ట్రస్ట్ సభ్యులంతా ఎంతో పారదర్శకంగా పనిచేస్తారు. ఆలయాన్ని మరింత సమర్ధవంతంగా, ఆదర్శప్రాయంగా నిర్వహించేందుకు, నిపుణుల నుంచి సలహాలు తీసుకోబోతున్నాం"అని తాత్కాలిక ప్రధాన కార్యదర్శి కృష్ణ మోహన్ అన్నారు. శతాబ్దాలపోరాట ఫలితంగా సాకారమైన ఆలయంలో కొంతకాలంగా హుండీల నుంచి విరాళాలు చోరీ అవుతున్నాయన్న విషయం తెలియగానే ట్రస్ట్ సభ్యులు, భక్తులు ఎంతో కలతచెందారని, ఇది నిజంగా చాలా ఇబ్బందికర పరిస్థితి అని ట్రస్ట్ కోశాధికారి గోవింద్‌దేవ్ గిరి వ్యాఖ్యానించారు. ఈనెల 22వ తేదీన ట్రస్ట్ మరోసారి సమావేశంకానుంది. సోమవారంనాటి భేటీలో ట్రస్ట్ చైర్మన్ నృత్యగోపాల్ దాస్‌సహా ఏడుగురు శాశ్వత సభ్యులు హాజరయ్యారు. సాయంత్రం ఆరున్నరదాకా భేటీ కొనసాగింది.

# చర్చల యుద్ధానికి సిద్ధం

లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ చట్టం సవరణ బిల్లు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ప్రవేశపెట్టి భంగపడిన అధికార ఎన్‌డీఏ కూటమి ఈసారి మరింత పదునైన వ్యూహంతో ముందుకొస్తోంది. త్వరలో ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకోవాలని మోదీ సర్కార్ కృతనిశ్చయంతోఉంది. అయితే బడ్జెట్ సమావేశాల్లో ఐక్యత చాటి మహిళా రిజర్వేషన్ చట్టసవరణ బిల్లును వీగిపోయేలా చేసినట్లే ఈసారి ఉమ్మడిగా ఎన్‌డీఏ కూటమిని ఎదుర్కోవాలని విపక్షాలు పట్టుదలగా ఉన్నాయి. దీంతో జూలై 20వ తేదీ నుంచి ఆగస్ట్ 13వ తేదీదాకా ఈసారి వర్షాకాల సమావేశాలు వ్యూహప్రతివ్యూహాలతో హోరాహోరీగా సాగనున్నాయి. మొత్తంగా ఈసారి 19 సార్లు ఇరుసభలు సమావేశంకానున్నాయి. బడ్జెట్ సెషన్‌లో మహిళా రిజర్వేషన్ చట్టసవరణ బిల్లును వీగిపోయేలా చేసినప్పటికీ ఇప్పటికీ అధికార, విపక్షల బలాబలాల్లో మార్పులొచ్చాయి. ఇటీవల రాజ్యసభలో ఖాళీ అయిన 27 స్థానాల కోసం జరిగిన ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో గెలిచి ఎన్‌డీఏ తన బలాన్ని పెంచుకుంది. వీళ్లుగాక స్వతంత్రులు, నామినేటెడ్ సభ్యులు, చిన్న పార్టీల మద్దతునూ కూడగడుతోంది. దీంతో రాజ్యసభలో ఎన్‌డీఏ బలం 150కి చేరుకోబోతోంది. ఇది రాజ్యాంగ సవరణ బిల్లుల ఆమోదానికి కావాల్సిన మూడింట రెండొంతుల సంఖ్యాబలం(160)కి సమీపంలో ఉండటం గమనార్హం. పశ్చిమబెంగాల్‌లో ఖాళీగాఉన్న మరో మూడు రాజ్యసభ స్థానాలనూ కైవసం చేసుకోవడం ద్వారా బీజేపీ తన సంఖ్యాబలాన్ని మరింత పెంచుకోనుంది. దీంతోపాటు లోక్‌సభలోనూ బీజేపీ బలం ఎక్కువకానుంది.



**తగ్గిన విపక్షాల బలం**

ఇటీవల వెలువడిన పలు రాష్ట్రాల శాసనసభల ఎన్నికల ఫలితాల తర్వాత విపక్ష పార్టీల సంఖ్యాబలం తగ్గిపోయింది. దీంతో విపక్ష పార్టీల మధ్య ఐక్యత సైతం బలహీనపడింది. తమిళనాడులో ప్రభంజనం సృష్టించిన అధికార పగ్గాలు చేపట్టిన విజయ్ జోసెఫ్‌కు చెందిన తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడం సుతరామూ ఇష్టంలేని మిత్రపక్షం డీఎంకే తన మైత్రిబంధానికి చరమగీతం పాడింది. వీటికితోడు పశ్చిమబెంగాల్‌లో మమత బెనర్జీని షాక్‌కు గురిచేస్తూ 20 మంది టీఎంసీ ఎంపీలు సిటిజెన్స్ పార్టీ ఆఫ్ ఇండియాకి మద్దతు పలికారు. ఈ పార్టీ ఇప్పటికే ఎన్‌డీఏకూ మిత్రపక్షంగా ఉంది. మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రేకు గుబ్‌బై చెప్పి ఆరుగురు శివసేన(యూబీటీ) ఎంపీలు పరోక్షంగా బీజేపీకి మద్దతు పలకడంతో లోక్‌సభ, రాజ్యసభలో ఎన్‌డీఏ మరింత బలం పుంజుకుంది.

ప్రతిష్టాత్మకమైన నీట్ ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, సీబీఎస్ఈ పన్నెండో తరగతి విద్యార్థుల డిజిటల్ మూల్యాంకనం తప్పులతడకగా మారడం, అయోధ్యలోని రామమందిరానికి వచ్చిన కోట్ల రూపాయల విరాళాలు, స్వర్ణాభరణాలు చోరీకి గురికావడం, దేశంలో నిత్యావసర సరకుల ధరలు ఆకాశాన్ని తాకడం, పశ్చిమాసియా యుద్ధాగ్ని జ్వాలల భారత్‌లో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ సెగలు పుట్టించడంతో ప్రభుత్వ అంతర్గత, విదేశాంగ విధానం విఫలమైందంటూ విపక్షాలు పార్లమెంట్ వేదికగా పదునైన విమర్శనాస్త్రాలు సంధించనున్నాయి. టీఎంసీ, శివసేన(యూబీటీ) తిరుగుబాటుఎంపీల మద్దతులో లోక్‌సభలో ఎన్‌డీఏ బలం 318 లేదా 319కి పెరిగే వీలుంది. అయినాసరే మూడింట రెండొంతుల(360) బలానికి బీజేపీ 40 స్థానాలను సమకూర్చుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.

**సభలో ప్రవేశపెట్టబోయే బిల్లులు, నివేదికలు..**

ఢిల్లీలో అధికారిక నివాసంలో కాలిన కరెన్సీ కట్టలు వెలుగుచూసిన ఉదంతంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంతవర్మను పదవి నుంచి తొలగించేందుకు, కేసు దర్యాప్తు కోసం ఏర్పాటైన ముగ్గురు సభ్యుల కమిటీ తన నివేదికను లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. ఇప్పటికే ఈ అంశంలో అధికార, విపక్షాలు ఏకతాటిమీదకొచ్చాయి.

**ఇవీ బిల్లులు..**

1. రాజ్యాంగ(130వ) సవరణ బిల్లు

తీవ్రమైన నేరాలకు పాల్పడి అరెస్టయి ఏకధాటిగా 30 రోజులపాటు జ్యుడీషియల్ కస్టడీలోనే ఉండిపోయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులను పదవుల నుంచి తొలగించేందుకు ఉద్దేశించిన బిల్లు సభ ముందుకురావొచ్చు. అయితే ఇప్పటికే ఈ బిల్లు సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనలో ఉంది.

2. విదేశీ విరాళాల(నియంత్రణ) సవరణ బిల్లు, 2026

ఈ ఏడాది మార్చి 25వ తేదీన ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

3. వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు

గత ఏడాది డిసెంబర్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఇప్పటికే సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనలో ఉంది.

4. సెక్యూరిటీస్ మార్కెట్ బిల్లు, 2025

ఈ బిల్లును 2025 డిసెంబర్ 18వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఇప్పటికే సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనలో ఉంది.

5. కార్పొరేట్ చట్టాల(సవరణ)బిల్లు, 2026

2026 మార్చి 23వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఇప్పటికే సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనలో ఉంది.

## కేంద్ర కేబినెట్ విస్తరణకు బ్రేక్...

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తారని జోరుగా ప్రచారం జరిగింది. మోదీ తన టీమ్‌ను పూర్తిస్థాయిలో మార్చేస్తారని, పనితీరు సరిగ్గా లేని మంత్రులను తొలగించి కొత్త ముఖాలకు, ముఖ్యంగా ఎన్డీయే కూటమి భాగస్వామ్య పక్షాలకు పెద్దపీట వేస్తారని అనుకున్నారు. అయితే, శనివారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వర్షాకాల సమావేశాల అధికారిక షెడ్యూల్‌ను ప్రకటించడంతో.. ఢిల్లీ పొలిటికల్ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. పార్లమెంట్ వేదికగా అత్యంత కీలకమైన సెషన్ నడవబోతున్న తరుణంలో.. ఈ లోపు క్యాబినెట్ విస్తరణ చేపట్టే సాహసం ప్రధాని మోదీ చేయడం లేదని, ఈ మార్పు చేర్పుల ప్రక్రియను ఆయన వ్యూహాత్మకంగా వాయిదా వేశారని క్లారిటీ వచ్చిందికేంద్ర కేబినెట్ మార్పుచేర్పుల వాయిదా వెనుక ఒక పక్కా పొలిటికల్ టైమింగ్ దాగి ఉందని తెలుస్తోంది. జూలై 20 నుండి ప్రారంభం కానున్న సమావేశాల ముందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన, వివాదాస్పదమైన రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకురాబోతోంది. ముఖ్యంగా పీఎం, సీఎంల ఆటోమేటిక్ డిస్క్వాలిఫికేషన్‌కు సంబంధించిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ జూలై 17న తన నివేదికను సమర్పించనుంది. దీనితో పాటు వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ బిల్లుపై కూడా ఉభయ సభల్లో వాడివేడి చర్చలు జరగనున్నాయి. ఇలాంటి అత్యంత సంక్లిష్టమైన చట్టాలు పాస్ కావాల్సిన సమయంలో క్యాబినెట్‌ను కదిలిస్తే.. ప్రయారిటీ మారిపోతుందని అనుకుంటున్నారు.పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత, ఆగస్టు చివరి వారంలో లేదా సెప్టెంబర్ మొదటి వారంలో ఈ మెగా క్యాబినెట్ విస్తరణ , బిజెపి సంస్థాగత మార్పులు ఏకకాలంలో జరిగే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు కూడా క్యాబినెట్ విస్తరణపై మరింత పకడ్బందీగా కసరత్తు చేయాల్సిన అవసరాన్ని ప్రధానికి గుర్తుచేశాయి జూన్ చివరి వారంలో ప్రధాని మోదీ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అవ్వడం, ఆ తర్వాత వివిధ శాఖల కార్యదర్శులతో వికసిత్ భారత్ రోడ్‌మ్యాప్‌పై సుదీర్ఘ సమీక్షలు నిర్వహించడం వెనుక.. ఏ ఏ మంత్రుల పనితీరు ఎలా ఉందో స్వయంగా నివేదికలు తెప్పించుకోవడానికేనని స్పష్టమవుతోంది. కూటమి ప్రభుత్వ మనుగడ, రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమీకరణాలను బ్యాలెన్స్ చేయాల్సి ఉన్నందున.. తొందరపడి నిర్ణయాలు తీసుకోవడం కంటే, పూర్తి స్థాయి నివేదికలతో సెప్టెంబర్‌లో రంగంలోకి దిగడమే ఉత్తమమని ప్రధాని డిసైడ్ అయ్యారు.ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రివర్గ మార్పులపై వెనక్కి తగ్గలేదు, కేవలం సమయాన్ని మాత్రమే మార్చారు. వర్షాకాల సమావేశాల రూపంలో విపక్షాల నుండి రాబోయే పొలిటికల్ తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొని, తమకు కావలసిన కీలక బిల్లులను పార్లమెంట్‌లో గట్టెక్కించుకోవడమే ప్రస్తుతానికి మోదీ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. ఆ తర్వాతే.. సెప్టెంబర్ వేదికగా 'టీం మోదీ' లోకి సరికొత్త భారీ మార్పులు, భారీ చేర్పులు ఉండబోతున్నాయనేది ఢిల్లీ వర్గాల అంచనా.

## పక్కనే ఉన్న ఆంధ్రాను చూసి కర్ణాటక చాలా నేర్చుకోవాలి

అభివృద్ధి విషయంలో కర్ణాటక ప్రభుత్వం పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌ను చూసి నేర్చుకోవాలని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి హితవు పలికారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం ఐక్యంగా పనిచేయడంలో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. సోమవారం బెంగళూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అభివృద్ధి విషయానికి వస్తే, రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ఆంధ్రప్రదేశ్‌లోని నాయకులంతా ఏకతాటిపై నిలుస్తారని కుమారస్వామి ప్రశంసించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రయోజనాలను సాధించుకోవడంలో ఏపీ చూపుతున్న చొరవను కర్ణాటక ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ ప్యాకేజీ, అనకాపల్లిలో ఏర్పాటు చేయనున్న గ్రీన్ స్టీల్ ప్లాంట్ వంటి అంశాలను ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక కృషి చేశారని, అనకాపల్లి ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి స్వయంగా హాజరు కావాలని తనను కోరారని కుమారస్వామి గుర్తుచేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిణామాల నేపథ్యంలో అక్కడి ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి సైతం ఎలక్ట్రిక్ బస్సులు, స్టీల్ ప్లాంట్ వంటి ప్రాజెక్టుల కోసం కేంద్ర సహకారాన్ని పదేపదే కోరుతున్నారని ప్రస్తావించారు. "తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి ఉన్నప్పటికీ, ఆయన పలుమార్లు కేంద్రం పెద్దలను కలిసి రాష్ట్రం ప్రయోజనాల కోసం విజ్ఞప్తులు చేశారు" అని పేర్కొన్నారు. కానీ, కర్ణాటకలో పరిస్థితి దీనికి భిన్నంగా ఉందని కుమారస్వామి ఆరోపించారు. కుద్రేముఖ్ ఐరన్ ఓర్ కంపెనీకి సంబంధించిన మైనింగ్ కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వమే అడ్డంకులు సృష్టిస్తోందని, దీనివల్ల వేలాది మంది ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పరిస్థితి విషమిస్తే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యక్ష బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. బెంగళూరు నగరంలో చెట్లను పెంచామని ఒక రాష్ట్ర మంత్రి చెబుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే వరి నాటు వేసినట్లుగా చెట్లను నాటారని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్రంలో తాను భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తోందని కుమారస్వామి మండిపడ్డారు.

## ఉగ్రం' రైఫిల్‌కు కేంద్రం పచ్చజెండా..



కేవలం 100 రోజుల రికార్డు సమయంలో రూపకల్పన, ప్రోటోటైప్

రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తితో మరో కీలక ముందడుగు పడింది. తెలంగాణకు చెందిన స్టార్టప్ సంస్థ 'ద్విప డిఫెన్స్' స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 7.62ఇ51 ఎంఎం 'ఉగ్రం' అసాల్ట్ రైఫిల్, భారత సైన్యం మరియు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఏ) నిర్వహించిన కఠిన పరీక్షల్లో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించింది. ఈ ఫలితంతో కేంద్ర సాయుధ పోలీస్ బలగాల (సీఏపీఎఫ్) అమ్ములపొదిలోకి ఈ స్వదేశీ ఆయుధం చేరేందుకు మార్గం సుగమమైంది. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) పరిధిలోని 'ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్' (ఏఆర్‌డీఈ) సహకారంతో ద్విప డిఫెన్స్ కేవలం 100 రోజుల రికార్డు సమయంలో ఈ రైఫిల్ ప్రోటోటైప్‌ను సిద్ధం చేసింది. దేశంలోని విభిన్న వాతావరణ పరిస్థితుల్లో నిర్వహించిన ఫీల్డ్ ట్రయల్స్, విశ్వసనీయత మరియు సామర్థ్య పరీక్షల్లో ఇది తన సత్తా చాటింది. దీంతో సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీ, ఎన్ఎస్‌జీ వంటి భద్రతా బలగాల్లో దీన్ని ప్రవేశపెట్టే ప్రక్రియ వేగవంతం కానుంది.

**రైఫిల్ ప్రత్యేకతలు**

'ఉగ్రం' రైఫిల్ బరువు 4 కిలోల కంటే తక్కువగా ఉండి, 500 మీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదు. ఇందులో 20 రౌండ్ల సామర్థ్యం గల మ్యాగజైన్ ఉండగా, ఇది సింగిల్ మరియు ఫుల్ ఆటోమేటిక్ ఫైరింగ్ మోడ్‌లను సపోర్ట్ చేస్తుంది. ముఖ్యంగా ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు, క్లిష్టమైన ఆపరేషన్ల కోసం దీనిని ప్రత్యేకంగా రూపొందించారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో కేటాయించిన 13 ఎకరాల స్థలంలో ద్విప డిఫెన్స్ తన తయారీ కేంద్రాన్ని నెలకొల్పింది. ఈ విజయంపై కంపెనీ ఎండీ సిబు జోసెఫ్ స్పందిస్తూ, వివిధ భద్రతా బలగాల నుంచి ఈ రైఫిల్‌కు మంచి ఆదరణ లభించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో రక్షణ రంగ పరికరాల తయారీ కేంద్రంగా అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ స్థానం మరింత పటిష్ఠమైంది.

## ఆమీర్ మూడో పెళ్లి: అంబానీ కుటుంబానికి తృటిలో తప్పిన ప్రమాదం

ప్రముఖ పారిశ్రామిక వేత్త, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ కుటుంబానికి తృటిలో భారీ ప్రమాదం తప్పింది. ముంబైలోని బాంద్రా ప్రాంతంలో కుండపోత వర్షాలు, బలమైన గాలుల మధ్య అంబానీ భద్రతా కాన్వాయ్ ముందు ఒక చెట్టు కూలిపోవడంతో, కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో ట్రాపిక్‌లో కొద్దిసేపు ఆగిపోవాల్సి వచ్చింది. అంబానీ కుటుంబం బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ మూడో వివాహ వేడుకకు వెళుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. అంబానీ కుటుంబానికి ఖరీదైన కార్లంటే ఎంత ఇష్టమో అందరికీ తెలిసిందే. అనేక విలాసవంతమైన, సౌకర్య వంతమైన కార్లు వారి సొంతం. పలు భద్రతా ఫీచర్లతో కూడిన లగ్జరీ అంబానీ కాన్వాయ్ సాఫీగా సాగేందుకు గాను , వారి వ్యక్తిగత భద్రతా వాహనాలు ట్రాఫిక్‌ను తాత్కాలికంగా నిలిపివేయడం కూడా గతంలో చూశాం. అయితే తాజాగా ముంబైలో భారీ వర్షాలకు, దేశంలోనే అత్యంత సంపన్న కుటుంబానికి కూడా ఇక్కట్లు తప్పలేదు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో 'ఎశ్రీఅఎెఎిఖఎష్ట్రఅఅ' షేర్ చేశారు. దీని ప్రకారం అంబానీ కాన్వాయ్ రోడ్డు మధ్యలో ఆగిపోవడం కనిపిస్తుంది. ముందు వరుసలో రేంజ్ రోవర్ (=ఖఅస్త్రవ =శీజవతీ) ఉండగా, దాని వెనుక మెర్సిడెస్-బెంజ్ ఎస్-క్లాస్ (వీవతీఎవఎవం-దీవఅఓ ూ-జశ్రీఖంం) ఉంది. ఎస్-క్లాస్ వెనుక టయోటా ఫార్చ్యూనర్ (ుశీఎశ్ఖీ ఖీశీతీబఅవతీ) ఇతర వాహనాల వరుసను ఈ వీడియోలో చూడవచ్చు. చెట్లు నేలకూలి రోడ్డుపై పడి ఉండటం వల్ల పరిస్థితి ప్రమాదకరంగా మారింది. ట్రాఫిక్‌ను పూర్తిగి స్తంభించిపోవడంతో కాసేపు అంబానీ కుటుంబం రోడ్డుపైనే ఆగిపోవాల్సి వచ్చింది. అటు అంబానీ కుటుంబ భద్రతా సిబ్బంది చేయలేకపోయింది. మెర్సిడెస్-బెంజ్ ఎస్-క్లాస్ బుల్లెట్-రెసిస్టెంట్ (బుల్లెట్ ప్రూఫ్) మెర్సిడెస్-బెంజ్ ూ680 గార్డ్ సెడాన్. వీడియోలో కనిపిస్తున్న వాహనం బంగారు రంగు (గోల్డ్ షేడ్)లో ఉన్నట్లు అనిపిస్తోంది. ఈ కుటుంబం వద్ద ఉన్న నాలుగు ూ-క్లాస్ గార్డ్ సెడాన్లలో ఇది ఒకటని సమాచారం. ఈ కారు ఔ223 తరానికి చెందినది మరియు వూూవీ ఎ=10 ధృవీకరణను కలిగి ఉంది; పౌర వినియోగ వాహనాలకు లభించే అత్యున్నత స్థాయి బాలిస్టిక్ రక్షణగా దీనిని పరిగణిస్తారు. ఇది బాలిస్టిక్ ముప్పుల నుండి రక్షణ కల్పించడమే కాకుండా, పేలుడు పదార్థాల నుండి కూడా కాపాడుతుంది. బుల్లెట్ , పేలుడు నిరోధక అద్దాలప్రత్యేకతగా ఉన్న వీవతీఎవఎవం-దీవఅఓ ూ680 +ఖుతీఎ శక్తివంతమైన 6.0-లీటర్ ఎ12 ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 612 ఎష్ట్రజూ పవర్‌ను, 830 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

## సంపాదకీయం

# ముప్పేట దాడిలో పాకిస్తాన్

పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న స్వాతంత్ర్య ఉద్యమం ఇప్పుడు కొత్త రూపం తీసుకుంది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) పాకిస్తాన్ భద్రతా దళాలను మాత్రమే కాకుండా, చైనా ప్రయోజనాలను కూడా నేరుగా లక్ష్యంగా చేసుకుంటోంది. ఇటీవలి దాడులు ఈ మార్పును స్పష్టంగా చూపిస్తున్నాయి. చైనా?పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ) ప్రాజెక్టుల భద్రతపై ఇది తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది.గ్వాదర్ పోర్టు సమీపంలోని జివానీ ప్రాంతంలో జరిగిన ఇటీవలి ఘటనలో బీఎల్‌ఏ పాకిస్తాన్ సైన్యానికి చెందిన రాడార్ స్టేషన్, ఎయిర్ స్టేషన్ ఔట్‌పోస్టుపై దాడి చేసింది. ఈ ప్రాంతానికి సమీపంలో చైనాకు సంబంధించిన స్థావరం ఉండటం వల్ల ఈ దాడి చైనాపై కూడా ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. గ్వాదర్ పోర్టుకు సుమారు 60 కిలోమీటర్ల దూరంలో జరిగిన ఈ దాడి, హార్ముజ్ జలసంధికి సమీపంలో ఉండటం వల్ల వ్యూహాత్మక ప్రాధాన్యతను సంతరించుకుంది. బీఎల్‌ఏ మందుగుండు వాహనంతో ఆత్మాహుతి దాడి చేసినట్లు సమాచారం. దీంతో పాకిస్తాన్ భద్రతా దళాల్లో భారీ ప్రాణనష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇంతకు ముందు బీఎల్‌ఏ నాలుగైదు ప్రధాన వంతెనలను పేల్చివేసి, ఇప్పుడు తీర భద్రతా దళాలపై కూడా దాడులు చేస్తోంది. బీఎల్‌ఏ తన స్వంత నేవీ ఫోర్స్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటనలు వచ్చాయి. గతంలో కోస్ట్ గార్డ్ సిబ్బందిపై దాడులు జరిపి, ముగ్గురిని చంపినట్లు బీఎల్‌ఏ పేర్కొంది.చైనా ఇప్పటికే పాకిస్తాన్ భద్రతా ఏర్పాట్లపై నమ్మకం కోల్పోయి, తన స్వంత రక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుంది. అయినప్పటికీ, ఇలాంటి ఘటనలు చైనా పెట్టుబడుల భద్రతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. చైనా?పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో కీలక భాగం. గ్వాదర్ పోర్టు ద్వారా చైనాకు అరేబియన్ సముద్రంలో ప్రత్యక్ష ప్రవేశం లభిస్తుంది. ఈ ప్రాంతంలో దాడులు పెరగడం వల్ల ప్రాజెక్టుల అమలు ఆలస్యం కావడం, ఖర్చులు పెరగడం, పెట్టుబడిదారుల నమ్మకం తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. బీఎల్‌ఏ దాడులు ఇప్పుడు చైనా నియంత్రణలో ఉన్నట్లు భావించే ప్రాంతాల్లోకి విస్తరించాయి. ఇది చైనా ప్రణాళికలను భంగపరచడమే కాకుండా, పాకిస్తాన్‌తో చైనా సంబంధాలను కూడా పరీక్షిస్తోంది. చైనా ఇప్పటికే ఉలిక్కిపడి, భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేసుకుంటోంది.బీఎల్‌ఏ దాడులు ఇప్పుడు మరింత సంఘటితంగా, వ్యూహాత్మకంగా మారాయి. గ్వాదర్ పోర్టును తదుపరి టార్గెట్‌గా ఎంచుకోవచ్చని చర్చలు జరుగుతున్నాయి. బీఎల్‌ఏ తన దాడుల వీడియోలు, సాక్షాలతో సహా విడుదల చేస్తోంది. దీని వల్ల ప్రచారం విస్తృతంగా వ్యాపిస్తోంది. అయితే పాకిస్తాన్ అధికారులు ఈ ఘటనల గురించి బహిరంగంగా మాట్లాడడం లేదు. పత్రికల్లో కూడా విస్తృతంగా కవరేజ్ రావడం లేదు. ఇది ప్రభుత్వం దాడుల పరిమాణాన్ని తక్కువ చేయడానికి లేదా చైనా పెట్టుబడులపై నమ్మకం కల్పించడానికి చేస్తున్న ప్రయత్నంగా కనిపిస్తోంది. అయినప్పటికీ, బీఎల్‌ఏ ప్రచారం వల్ల వాస్తవాలు సామాజిక మాధ్యమాల్లో వ్యాపిస్తున్నాయి.ఈ దాడుల నేపథ్యంలో అమెరికా బలూచ్ ఉద్యమానికి మద్దతు ఇస్తోందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇది చైనా ప్రభావాన్ని అడ్డుకోవడానికి భాగంగా ఉండవచ్చని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇవి ఇప్పటికి అనుమానాలే. చైనా బలూచిస్తాన్ నుంచి వెళ్లిపోవాలనే ఉద్దేశంతో బీఎల్‌ఏ ఈ దాడులు చేస్తోందని కూడా భావన ఉంది. గ్వాదర్ పోర్టు, సమీప ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు కొనసాగితే, చైనా తన ప్రాజెక్టులను పునఃసమీక్షించవచ్చు లేదా భద్రతా ఖర్చులను బాగా పెంచవచ్చు.బలూచిస్తాన్ సమస్య ఇప్పుడు స్థానిక స్థాయిని దాటి ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలను కలిగిస్తోంది. చైనా, పాకిస్తాన్ మధ్య సంబంధాలు బలంగా ఉన్నప్పటికీ, భద్రతా సవాళ్లు రెండు దేశాలను కూడా ఒత్తిడిలోకి తెస్తున్నాయి.జైష్ ఎ మహ్మద్‌కు కేటాయించిన భూమి సుమారు 5 ఎకరాలు. ఒక ఎకరం సుమారు 4,800 గజాలకు సమానం కాబట్టి మొత్తం స్థలం 24,000 గజాలు అవుతుంది. సాధారణంగా ఒక వ్యక్తిని సమాధి చేయడానికి 6 గజాలు సరిపోతాయని పరిగణిస్తే, ఈ భూమిలో సుమారు 4 వేల మంది వరకు సమాధి చేయవచ్చు. ఇంత పెద్ద ప్రాంతాన్ని కేటాయించడం సాధారణం కాదు. ఇది భవిష్యత్తులో ఎక్కువ సంఖ్యలో మరణాలను ఊహించి లేదా ఇప్పటికే జరిగిన పెద్ద నష్టాలను సూచిస్తోంది.ఈ సమాధి స్థలాలు ఆపరేషన్ సిందూర్ అనే సైనిక చర్యతో నేరుగా ముడిపడి ఉన్నాయి. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం లష్కర్ ఎ తోయిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్, జైష్ ఎ మహ్మద్‌తోపాటు మరో రెండు ఉగ్రవాద సంస్థలకు చెందిన మొత్తం 11 స్థావరాలపై దాడి చేసింది. బ్రహ్మోస్ క్షిపణులు ఉపయోగించి ఈ దాడులు నిర్వహించారు. నివేదికల ప్రకారం వందల మంది ఉగ్రవాదులు ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఉమర్ అనే ఒక్క వ్యక్తి మాత్రమే బతికి ఉన్నట్లు సమాచారం.ఈ వైరల్ ఫొటోలు, స్థల కేటాయింపులను పరిశీలిస్తే ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాద సంస్థలపై ఎంత బలమైన దెబ్బ తగిలించిందో అర్థమవుతుంది. ఒక్క జైష్ ఎ మహ్మద్‌కే 5 ఎకరాలు కేటాయించడం, మిగతా సంస్థలకు ప్రత్యేక స్థలాలు ఇవ్వడం. ఇవి అన్నీ ఒకేసారి జరిగిన పెద్ద మరణాలను సూచిస్తున్నాయి. 4 వేల మంది వరకు సమాధి చేయగల స్థలం కేటాయించడం అంటే ఆ సంస్థలు తమ సభ్యులను కోల్పోయిన స్థాయి చాలా ఎక్కువగా ఉందని చెప్పవచ్చు. బ్రహ్మోస్ వంటి అధునాతన క్షిపణులతో ఏకకాలంలో బహుళ స్థావరాలపై దాడి చేయడం భారత సైన్యం యొక్క ఖచ్చితత్వం, సామర్థ్యం, ఉగ్రవాద వ్యతిరేక నిబద్ధతను చూపిస్తోంది. ఒక్క ఉమర్ మాత్రమే బతికి ఉండటం మిగతా వారందరూ ఆ దాడిలో చనిపోయినట్లు స్పష్టం చేస్తోంది. ఇది పాకిస్తాన్ భూభాగం నుంచి నడిచే ఉగ్రవాద కార్యకలాపాలకు తీవ్రమైన ఎదురుదెబ్బగా మారింది.అవి ఆపరేషన్ సిందూర్ విజయం, ఉగ్రవాద సంస్థలకు కలిగిన భారీ నష్టానికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఇలాంటి చర్యలు సరిహద్దు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో భారత్ తీసుకుంటున్న చర్యల ప్రభావాన్ని మరింత స్పష్టంగా చూపుతాయి.బీఎల్‌ఏ దాడులు ఇలాగే కొనసాగితే, సీపీఈసీ ప్రాజెక్టుల వేగం మందగించడం, ప్రాంతీయ అస్థిరత పెరగడం తప్పదు. ఈ పరిస్థితి బలూచిస్తాన్‌లోని స్థానిక గుర్తింపు, వనరుల పంపిణీ సమస్యలను పరిష్కరించకపోతే, మరింత తీవ్రమవుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# తామరపువ్వు ఎడారిల పూస్తదా?

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలంగాణలో మూడు రోజులు పర్యటించిన తర్వాత ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, గతంలో వేర్వేరు పదవుల్లో ఉండిన వాడూ అయిన ఒకరిని ఈ విషయమై అడిగినప్పుడు, ఆయన చేసిన వ్యాఖ్య ఈ విధంగా ఉన్నది. తామర పువ్వు ఎడారిల పూస్తదా?. ఆయన ఇంకా ఓ మాట కూడా అన్నాడు. మావోళ్లు ఏవో కలలు కంటుంటరు. అన్నీ పగటి కలలు. అందుకు తగ్గట్టు ఇక్కడ జరిగేది లేదు పెట్టేది లేదు, అని వ్యాఖ్యానించాడు. గతంలో జరిగిందేమిటి, జరగనిది ఏమిటి, రాగల రోజుల్లో ఏమి జరగవచ్చు, ఏమి జరగకపోవచ్చుననే మాటలు కూడా కొంత సేపు సాగాయి. అవన్నీ ఇక్కడ పేర్కొనటంలేదు. ఆయన చెప్పిన వాటి సారాంశం మాత్రం, ఒకప్పటి జనసంఘ్ కాలంలో గాని, తర్వాత వాజపేయి పాలించినప్పుడు గాని, ఇప్పుడు పన్నెండేండ్లుగా మోదీ హయాంలో గాని, ఈ ప్రాంతంలో తమ పార్టీ ఒక స్థాయికి మించి ఎప్పుడూ పైకి పోలేదు. ప్రస్తుత పరిస్థితులను చూసినా, పార్టీ పనితీరును చూసినా, భవిష్యత్తు మీద ఆశలేమీ కలగటంలేదు. రాగల కాలంలో అద్భుతాలేమన్నా జరిగితే తప్ప. చర్చలోకి వెళ్లేముందు పార్టీ అధ్యక్షుని పర్యటన వివరాలను చూద్దాము. ఆయన జూన్ 28 నుంచి మూడు రోజులపాటు తెలంగాణలో ఉన్నారు. లోగడ ఎవరు వచ్చినా ఒకటి రెండు రోజులకు మించి గడపలేదని వార్తలు చెప్పాయి. బిహార్‌కు చెందిన తనకు తెలంగాణతో ప్రత్యక్ష పరిచయం లేనందున, జాతీయ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన దరిమిలా అటువంటి పరిచయం కోసం ప్రయత్నించటం మంచిదే. ఆయన మూడు రోజులలో పలు కార్యక్రమాలలో పాల్గొని, నాయకుల నుంచి కార్యకర్తల వరకు, బీజేపీ మాతృసంస్థ అయిన ఆర్‌ఎస్‌ఎస్ బాధ్యుల వరకు అందరినీ కలిశారు. పరిస్థితులు తెలుసుకొని, ఇవ్వవలసిన ఆదేశాలు ఇచ్చి, చేయవలసిన హెచ్చరికలు కూడా చేశారు. పార్టీ తక్షణ లక్ష్యం హైదరాబాద్ మహానగరంలోని మూడు కార్పొరేషన్లలో గెలువటం, తదుపరి లక్ష్యం 2028 అసెంబ్లీ ఎన్నికలు గెలిచి రాష్ట్రం లో అధికారానికి రావటమని దిశానిర్దేశం చేశా రు. ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రి, హోంమంత్రి, పార్టీ అధ్యక్షుడు ఎప్పుడు వచ్చివెళ్లినా, పార్టీలో కొత్త జోష్ వచ్చింది అని ప్రకటించటం ప్రతిసారీ ఆనవాయితీగా జరిగేదే గనుక ఈ సారి కూడా అవే మాటలు వినిపించాయి. అంతవరకు అంతా బాగున్నది. ఇప్పుడు బీజేపీ అధ్యక్షుని పర్యటన జరిగిన సమయంలో గల మూడు విధాలైన పరిస్థితులను ఒకసారి చూడాలి. మొదటిది, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో వారు పశ్చిమ బెంగాల్‌లో సాధించిన ఘన విజయం. రెండు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో, జాతీయ స్థాయిలో కూడా పరీక్ష పత్రాలు వరుసగా లీకవుతుండటం, అతి ప్రతిష్ఠాత్మకమైన అయోధ్య రామమందిరంలో, మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో భారీ అవినీతి, కుంభకోణాలు బయటపడటం. మూడు సర్ పేరిట జరుగుతున్న ఓటర్ జాబితా సవరణలపై అనుమానాల గందరగోళం ఇంకా కొనసాగటం. ఇవి చాలవన్నట్టు అకస్మాత్తుగా,భారతీయుల పౌరసత్వానికి ఏది గుర్తింపన్న ప్రశ్న తలెత్తి కోట్లాది మంది, ఇంకా చెప్పాలంటే మొత్తం దేశ ప్రజలందరి గుర్తింపును ప్రశ్నార్థకంగా మార్చటం. ఇవి జాతీయ స్థాయి విషయాలే అయినా తెలంగాణ ప్రజలు ఆసక్తితో గమనించినవి, లేదా ఆందోళనకు గురైనటువంటివి. పరీక్ష పత్రాల లీకేజీ వల్ల నష్టపోయిన యువతీ యువకులు తెలంగాణలోనూ భారీ సంఖ్యలో ఉన్నారు. కాక్రోచ్ జనతా పార్టీ నిరసన కార్యక్రమం జూన్‌లో హైదరాబాద్‌లో జరిగినప్పుడు వారు చాలామంది పాల్గొన్నారు. వారి సోషల్ మీడియా పోస్టింగులు హోరెత్తాయి. ప్రస్తుతం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పట్టుదలగా సాగుతున్న నిరసనను, ఈ అంశం పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని తెలంగాణ యువత కూడా గమనిస్తున్నది. నీట్ పేపర్ లీకేజీ చాలదన్నట్టు, ఒకవైపు కాక్రోచ్ నిరసనలు జరుగుతుండగానే, ఆ నిరసనలు జరిగిన మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో మరిన్ని పేపర్లు లీకయి అందరినీ దిగ్భ్రాంతికి గురి చేశాయి. ఆ రెండు చోట్ల పాలిస్తున్నది డబుల్ ఇంజిన్ సర్కార్లే. బెంగాల్ ఘన విజయం గురించి నితిన్ నబీన్ ఇక్కడ ప్రత్యేకంగా ప్రస్తావించారు. పార్టీ శ్రేణులను ఉత్సాహపరచటం ఆయన ఉద్దేశం. కానీ, సర్ మూలంగా ఆ గెలుపు తక్కిన దేశంలో వలె తెలంగాణ ప్రజల దృష్టిలోనూ అనుమానాస్పదంగా మారిన విషయం హైదరాబాద్ పర్యటనలో తన దృష్టికి వచ్చిందో లేదో తెలియదు. నేపథ్య పరిస్థితి ఇట్లుండగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఆ పర్యటన మరుసటి రోజున మాట్లాడుతూ, తాము బెంగాల్ కన్నా పక్కా ప్రణాళికతో వస్తున్నామనటం గమనించదగ్గది. సరిగా అవే రోజులలో తెలంగాణలో మొదలైన సర్ కార్యక్రమం ఎంత అస్తవ్యస్తంగా సాగుతున్నదో ఇదీ అది అని గాక అన్ని పత్రికలు ప్రతిరోజూ రాస్తున్నాయి. ఇతర రాష్ట్రాల అనుభవాలు, అంతకన్నా పక్కా ప్రణాళిక అనే ప్రకటనలు, మరొకవైపు క్షేత్రస్థాయిలో తెలంగాణ ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్న గందరగోళాన్ని బట్టి కలిగే అభిప్రాయం ఏమిటి? మోదీ ప్రభుత్వం గురించి, బీజేపీ గురించి, ఎన్నికల సంఘం గురించి? అనగా, 2028 ఎన్నికల నాటికి ఓటర్ల జాబితాలో తమ ఓటు హక్కుపై, ఆ జాబితా ప్రాతిపదికగా జరగగల ఎన్నికల ఫలితాలపై తెలంగాణ ప్రజలకు రెండేండ్ల ముందు నుంచే అనుమానాలు ఏర్పడాలన్నమాట. బెంగాల్ ఉదంతం నిరంతరం భయపెడుతుండాలన్నమాట. నితిన్ నబీన్ పర్యటనకు కొన్ని రోజుల ముందు బయటపడిన అవినీతి కుంభకోణాలు మొత్తం దేశంతో పాటు తెలంగాణను ఆశ్చర్యపరచాయి. ప్రశ్నపత్రాల లీక్ వలె రామమందిరం ట్రస్ట్ అవినీతి, మధ్యప్రదేశ్ భూకుంభకోణం రెండూ కూడా డబుల్ ఇంజిన్ సర్కార్‌ల గొడుగు నీడలో జరిగినవే. మధ్యప్రదేశ్‌లోనైతే సాక్షాత్తు ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్‌పై బలమైన ఆధారాలు బయటకు వచ్చాయి. అయినా తను స్వయంగా పదవి నుంచి వైదొలగకపోవటమే గాక, జాతీయ నాయకత్వం కూడా ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. నరేంద్రమోదీ 2014 ఎన్నికల ప్రచారంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వపు అవినీతి కుంభకోణాలపై తీవ్రస్థాయి విమర్శలు చేశారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా అవినీతిని పూర్తిగా అదుపు చేశానని, ప్రధానిగా అవకాశమిస్తే దేశమంతటా అదే పని చేస్తానని పదేపదే నమ్మబలికారు. ప్రజలు ఆ మాట గట్టిగానే నమ్మారు. కానీ అవినీతికి సంబంధించి ప్రపంచంలో ఇండియా ర్యాంక్ 2014లో 175 దేశాల్లో 85 కాగా, 2025లో 182 దేశాల్లో 91కి పడిపోయింది. ఇతరత్రా అవినీతిని ఏమి అరికట్టారో గాని అది తగ్గినట్టు ప్రజలకైతే ఏమీ అనిపించటంలేదు. పెద్దపెద్ద పారిశ్రామికవేత్త లకు, వ్యాపార దిగ్గజాలకు తెలివైన రీతిలో దోపిడీ అవకాశాలు కల్పిస్తున్నట్టు పలువురు నిపుణులు ఎత్తి చూపుతున్నారు. అవినీతిపరులపై నిఘా ఏజెన్సీల దాడులు, కేసులు, వారు బీజేపీలో చేరగానే ఆ ఫైళ్లు మాయం కావటం బీజేపీ వాషింగ్ మెషీన్ పేరిట ప్రసిద్ధికెక్కటం తెలిసిందే.

తమ తిరుగులేని అధికారం గురించి బీజేపీ నేతలు సగర్వంగా చాటుకుంటుంటారు. కానీ అధికారంతోపాటు అవినీతి విస్తరిస్తున్నది. ఇటువంటి వారిని దృష్టిలో ఉంచుకొనే కావచ్చు బ్రిటిష్ ఎంపీ లార్డ్ ఆక్టన్ 1887లోనే, అధికారంతో అవినీతి అబ్బుతుంది, సంపూర్ణ అధికారంతో అవినీతి సంపూర్ణమవుతుంది అన్నాడు. ఇటువంటి డబుల్ ఇంజిన్ సర్కార్‌ను తెలంగాణలో ఆవిష్కరిస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ ప్రజలకు హామీ ఇస్తున్నారు. నిజానికి తెలంగాణ బీజేపీ నేతలపై వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు, ఇక్కడ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు వారి మిత్రపక్షంగా, అవినీతి ఆరోపణలు బాగానే వినిపించేవి. ఆ పార్టీకి ఇక్కడ విలువ లేకపోవటానికి అది కూడా ఒక కారణం.

నితిన్ నబీన్ ఇక్కడ బహిరంగ కార్యక్రమంలో ఏమి మాట్లాడినా, పార్టీ బాధ్యుల నిష్క్రియాపరత, క్షేత్రస్థాయికి వెళ్లకుండా ప్రజలను కలువకుండా ప్రెస్‌మీట్లకు పరిమితం కావటం గురించి అంతర్గత సమావేశాల్లో ఆక్షేపించినట్టు వార్తలు వెలువడ్డాయి. ఇవి నిజమని భావించేందుకు తగు కారణాలున్నాయి. 2025 ఎన్నికల ముందుకాలంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తరచు హైదరాబాద్ వస్తూ, లేదా ఇక్కడి నాయకులను ఢిల్లీకి పిలిపించుకొంటూ పార్టీ కార్యకలాపాల గురించి చర్చించేవారు. ఆయనతో సమావేశం అంటేనే తెలంగాణ నాయకులు భయపడుతుండేవారు. అందుకు కారణం ఎల్లప్పుడూ ఒకటే. ఈ నాయకులు అప్పుడు కూడా పని చేసేవారు కాదు. హైదరాబాద్‌లో కూర్చొని కాలక్షేపాలు సాగుతుండేవి. గ్రూపు రాజకీయాలు అందుకు అదనం. అధికారం ఇప్పుడు మరింత పెరుగుతున్నందున లార్డ్ ఆక్టన్ సూత్రీకరణను మరింత నిజం చేస్తున్నారనే మాట వినవస్తుంటుంది. ఒక నిర్మాణం శిథిలావస్థ కన్నాముందు దశకు చేరినాకొద్దీ బలహీనతలు ఒకదాని వెంట ఒకటి బయటపడుతుంటాయి. విచిత్రమైన రీతిలో సరిగా ఎప్పుడైతే చొరబాటుదారులనే వారిని సరిహద్దుల మీదుగా అవతలికి తోసివేసే కార్యక్రమం మొదలైందో, అందుకు పలువురు చప్పట్లు చరిచి అభినందిస్తున్నారో, సరిగ్గా అదే సమయంలో అసలు భారతీయ పౌరసత్వానికి గుర్తింపు ఏది అనే ప్రశ్న పిడుగుపాటు వలె వచ్చి పడింది. ఓటర్ కార్డు కాదు, ఆధార్ కాదు, పాస్‌పోర్ట్ కాదు, బర్త్ సర్టిఫికెట్ కాదు, ఇంటి నంబర్ కాదు. వీటిలో కొన్ని, లేదా అన్నీ చొరబాటుదారులు కూడా సంపాదించగలరు. మరి ఏది పౌరసత్వం? ఓ మహాత్మా, ఓ మహర్షీ! ఈ దేశం స్వతంత్రమైన నిండు 79 ఏండ్ల తర్వాత ఇదీ పరిస్థితి. ఇది మొదటిసారి ప్రశ్నగా మారింది మోదీ ప్రభుత్వంలో. నితిన్ నబీన్ మహాశయుడు తెలంగాణ ఎడారిలో తామర పువ్వును పూయించగలమని చేస్తున్న భీకరమైన ప్రతిజ్ఞ, మొదట ప్రస్తావించిన సీనియర్ నాయకునికి కేవలం ఒక పగటి కలగా తోచటం ఎందువల్లనో బహుశా ఇంకా వివరించనక్కరలేదు. వారు తమకు మొదటి నుంచి కొరుకుడుపడని దక్షిణాదికి తెలంగాణను ముఖద్వారం చేసుకుంటామని 2014లో ప్రకటించి 12 ఏండ్లు గడిచాయి. ఈ సారి కొత్త ఆశగా చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను కలుపుకొని, రేవంత్‌రెడ్డిని రిజర్వ్‌లో ఉంచుకొని ఇప్పుడు కొత్త ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా తమ నాయకుల ఆశలు కనిపించటంలేదు.

# అప్పులపై అబద్ధాలు..
# కాళేశ్వరంపై కుట్రలు



కాళేశ్వరం ప్రాజెక్టు మీద, తెలంగాణ అప్పుల మీద కాంగ్రెస్ చేసిన, చేస్తున్న దుష్ప్రచారం అంతాఇంత కాదు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు గుప్పించి గోబెల్స్‌ను మించి అబద్ధాలను వల్లెవేశారు. అదే నిజమని కొందరు ప్రజలు ఆశపడ్డారు. కాంగ్రెస్‌కు అధికారాన్ని కట్టబెట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిపాలన చేయాల్సిందిపోయి మళ్లీ అదే పనిగా బీఆర్‌ఎస్‌పై, కేసీఆర్ హయాంలో జరిగిన అప్పులపై అబద్ధాలు చెప్పడం మొదలుపెట్టారు. రెండున్నరేండ్ల పాలనలో విఫలమై తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకొన్నందుకు మళ్లీ అదే పాత సూత్రాన్ని కాంగ్రెస్ నేతలు అందుకుంటున్నారు. తెలంగాణలో టీఆర్‌ఎస్ 2014లో ప్రభుత్వం ఏర్పాటుకు ముందు సమైక్య రాష్ట్రం నుంచి వచ్చిన అప్పు రూ.84,268 కోట్లు. ఇది రాష్ట్ర విభజన సందర్భంగా వారసత్వంగా వచ్చిన అప్పు. 2023 డిసెంబర్ 7 నుంచి 2024 మార్చి 31 వరకు కాంగ్రెస్ పాలనలో ఎఫ్‌ఆర్‌బీఎం ద్వారా రూ.15,118 కోట్లు తీసుకుని దానిని బీఆర్‌ఎస్ ప్రభుత్వ లెక్కలో వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటికి ప్రభుత్వంపై ఉన్న మొత్తం బకాయి రూ.5,16,881 కోట్లు. సమైక్య రాష్ట్రంలో నుంచి వచ్చిన అప్పు, కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్‌ఎస్‌పై నెట్టిన అప్పు తీసేస్తే మొత్తం బీఆర్‌ఎస్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో చేసిన అప్పు రూ.4,17,495 కోట్లు. ఈ విషయాన్ని ఒకటికి పదిసార్లు మాజీ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో, బహిరంగ సభలు, అనేక సమావేశాలు, ప్రెస్‌మీట్‌ల ద్వారా ఆధారాలతో నిరూపించారు. తెలంగాణ బడ్జెట్ ఇన్ బ్రీఫ్ 2025–2026 14వ పేజీలో బీఆర్‌ఎస్ సర్కార్ ఎఫ్‌ఆర్‌బీఎం పరిధిలో తీసుకున్న అప్పు రూ.3,01,484 కోట్లు ం రూ.1,09,335 కోట్లు = రూ.4,10,819 కోట్లు. ఇది కాంగ్రెస్ పార్టీనే తమ బడ్జెట్‌లో పెట్టిన లెక్క. కాగ్ రిపోర్ట్ ప్రకారం..బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అప్పు రూ.4,10,819 కోట్లు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ విడుదల చేసిన శ్వేతపత్రంలోని లెక్కల ప్రకారం బీఆర్‌ఎస్ చేసిన అప్పు రూ.4,17 లక్షల కోట్లు.

పదేపదే అబద్ధాలు చెప్తూ, సవాళ్లు విసురుతూ మంత్రులు కాలుదువ్వడం.. ఆ సవాళ్లను బీఆర్‌ఎస్ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్ స్వీకరించి ఆధారాలతోపాటు చర్చకు వెళ్తే మంత్రులు తోకముడిచారు. బీఆర్‌ఎస్ నేతలను అరెస్టు చేసి తమ అసమర్థతను చాటుకున్నారు. వాస్తవానికి బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అప్పుతో గొప్ప సంపదను సృష్టించింది. జిల్లాకో మెడికల్, నర్సింగ్ కాలేజీ, కలెక్టరేట్లను నిర్మించింది. అద్భుతమైన సచివాలయం, భద్రతతో కూడిన కమాండ్ కంట్రోల్ సెంటర్, కాళేశ్వరం లాంటి అనేక ప్రాజెక్టులను చేపట్టింది. రైతుబంధు, రైతు బీమాతోపాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం, ఉచిత కరెంట్, గొర్రెలు, చేపల పిల్లల పంపిణీ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయను చేపట్టింది. తెలంగాణ సంపదను పెంచిన ఘనత కేసీఆర్‌దే.

2026 మార్చి 18న అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి చెప్పిన లెక్క ప్రకారం రెండున్నరేండ్లలో చేసిన అప్పు రూ.3,47,294 కోట్లు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇపుడు చెప్తున్న లెక్క రూ.3,85,600 కోట్లు. ఈ అప్పుతో రాష్ట్రంలో కొత్తగా కట్టిన ఒక్క ప్రాజెక్టునైనా చూపించగలరా? మేడిగడ్డ బరాజ్‌లో రెండు పిల్లర్లు కుంగితే వాటిని రిపేర్ చేయకుండా చోద్యం చూస్తూ నాశనం చేయాలని కాంగ్రెస్ సర్కార్ చూస్తున్నది. కాళేశ్వరం ద్వారా నీళ్లు వస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందనే దుర్మార్గ ఆలోచనతో ప్రాజెక్టును పడావు పెడుతున్నది. పిల్లర్ల వద్ద ఇసుక తోడటం లాంటి కుట్రలకు పాల్పడుతున్నది. ప్రతి చుక్కనూ ఒడిసి పట్టుకునే అవకాశం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేసీఆర్ కల్పించారు. కాంగ్రెస్ సర్కార్ ఆ పని చేయకుండా ప్రాజెక్టుల నుంచి లక్షల క్యూసెక్కుల నీటిని రోజూ వృథాగా పోనిస్తున్నది బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్తే అడుగడుగునా అడ్డుకునే యత్నం చేసింది. కాంగ్రెస్ దుష్టపాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు. త్వరలో ఓటు రూపంలో సమాధానం చెప్పి తీరుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# కాళేశ్వరం దోషులను శిక్షించండి కానీ ప్రజలను కాదు.

**రైతులను శిక్షించే అధికారం నీకు లేదు రేవంత్ రెడ్డి.**

**ఎల్ నినో వల్ల కరువు వస్తే హైదరాబాద్ కి తాగునీళ్లు కూడా ఉండవు.**

**బేషజాలకు పోకుండా పంపింగ్ మొదలుపెట్టాలి.**



**హైదరాబాద్ :** కాళేశ్వరంపై కమిటీలు, కమిషన్ల రూపంలో చర్చోపచర్చలు జరిగాయి అవి పక్కన పెడితే. కన్నెపల్లి పైన ఉన్న అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి డ్యాములు, పంప్ హౌస్లు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి. కన్నెపల్లి పంప్ హౌస్లో అడ్వాంటేజ్ ఏంటంటే 50 వేల క్యూసెక్కుల నీళ్లు వచ్చిన పంప్ హౌస్ లోపలికి నీళ్లు వస్తాయి. వాటిని పంప్ చేయవచ్చని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం అయన మీడియాతో మాట్లాడారు.
ఈటల మాట్లాడుతూ ఇప్పుడు లక్ష క్యూసెక్కుల నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయని వార్తలు వస్తున్నాయి.. మరోపక్క కరువు రాబోతుంది అనే వార్తలు కూడా వస్తున్నాయి కాబట్టి. బేషజాలకు పోకుండా.. ఎవరిది తప్పు.. ఎవరు దుర్మార్గులు.. అని చర్చ పెట్టకుండా.. కోట్ల రూపాయలతో కట్టబడ్డ ప్రాజెక్టులను ఉపయోగించుకోవాలి. వర్షాలు లేక రైతు విత్తనాలు కూడా వేసుకోలేని పరిస్థితి ఉంది. హైదరాబాదు లాంటి నగరాలు తాగే నీటి కోసం కృష్ణా గోదావరి మీదనే ఆధారపడి ఉన్నాయి. కాబట్టి నీళ్లను పంప్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. అటు ప్రభుత్వం ఇటు బిఆర్ఎస్ నాయకులను చూసాము ఇప్పుడు కావాల్సింది విమర్శలు కాదు. ప్రాజెక్టు కుంగిపోయింది, నీళ్లు నిలవనిది వాస్తవం. కన్నెపల్లి కెపాసిటీ 2 ఎటఅ లు అంటే ఇరవై ఐదు వేల క్యూసెక్కుల నీళ్లు వస్తే పని చేస్తాయి కాబట్టి వెంటనే పంపింగ్ మొదలు పెట్టాలి. విచారణ జరిపించండి దోషులను శిక్షించండి కానీ ప్రజలను శిక్షించవద్దు. తెలంగాణ ప్రజలను రైతాంగాన్ని శిక్షించే అధికారం నీకు లేదు. రేవంత్ రెడ్డి విశాల దృక్పథంతో ఆలోచన చేయండి. ఆ ప్రభుత్వం చేసింది కాబట్టి నేను చేయను అనే పద్ధతి తప్పు. ఆరోగ్యశ్రీ పథకాన్ని అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన మంచి పథకం కాబట్టి అన్ని ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. పంట కొనుగోలు కోసం డి సెంట్రలైజ్డ్ పర్చేజ్ సిస్టం ని ఏ ప్రభుత్వం వచ్చినా అమలు చేస్తున్నాము. ఫీజు రీయింబర్స్ ఆచరిస్తున్నాం. అలాగే కాళేశ్వరం పథకం కూడా వినియోగించుకోవాలని అన్నారు. కాళేశ్వరం కుంగిపోయినది ఒక్క బ్యారేజ్ మాత్రమే కాదు దానిలో చాలా ప్యాకేజీలు ఉన్నాయి.. అది కుంగిపోయిందని పేరు చెప్పి మిగతా వాటిని కూడా వినియోగించుకోకపోవడం సరికాదు. మూర్ఖంగా వ్యవహరించవద్దు. తక్షణమే రిపేర్ చేసి నీళ్లు పంపు చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

# దేశభక్తి నినాదం కాదు త్యాగంలోనే కన్పిస్తోంది

**శ్యామా ప్రసాద్ ముఖర్జీ మరణమే నిదర్శనం!**

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

**హైదరాబాద్ :** బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖర్జీ త్యాగం దేశభక్తుల హృదయాల్లో శాశ్వతంకొంతమంది పదవుల కోసం రాజకీయాలు చేస్తారు. రాజకీయాలను దేశసేవకు సాధనంగా చేసుకున్న మహనీయుడు ముఖర్జీ. శ్యామా ప్రసాద్ ఆశయాలను తూ.చ తప్పక అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా,స్టార్టప్ ఇండియా ముఖర్జీ ఆకాంక్షలేదళారీ వ్యవస్థ లేకుండా లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న మోదీ సర్కార్. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.దేశం కోసం మాట్లాడినవారు ఎందరో ఉన్నారు. దేశం కోసం ప్రాణం ఇచ్చినవారు చాలా కొద్దిమంది ఉంటారు. అందులో శ్యామా ప్రసాద్ ముఖర్జీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. దేశం కోసం బలిదానం చేసిన మహనీయుల త్యాగాన్ని మరచిపోయిన జాతి తన భవిష్యత్తును కూడా కోల్పోతుందనే విషయాన్ని గుర్తు చేశారు. శ్యామా ప్రసాద్ ఆశయాలను, ఆకాంక్షలను నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నితిన్ నబిన్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని తెలిపారు. భారత్ కు అణ్వస్త్రాలను సమకూర్చడం, 370 ఆర్టికల్ ను రద్దు చేసి కాశ్మీర్ ను భారత్ లో అంతర్భాగం చేయడంతోపాటు మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి పథకాల అమలుతో స్వయం సమృద్ధి దేశంగా భారత్ ను తీర్చిదిద్దుతుండటమే ఇందుకు నిదర్శమని పేర్కొన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. ప్రభుత్వ ఫలాలను నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న ప్రభుత్వం కూడా నరేంద్రమోదీదే. శ్యామా ప్రసాద్ ఆశయాలు, ఆకాంక్షలను అమలు చేయడమే ఆయనకు అందించే ఘనమైన నివాళి




# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన స్వయంగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచేందుకే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గన్నేరువరం మండలానికి 26వ విడతలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు రూ.18,66,500 మంజూరు కాగా, లబ్ధిదారులకు ఇప్పుడు చెక్కుల రూపంలో అందజేస్తున్నామ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి వైద్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ ఇప్ప నరేందర్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్, మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, జె.మన్మోహన్ రావు,మాతంగి అనిల్,చింతల శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరి, న్యాత జీవన్, మాదరి శ్రీనివాస్, మార్కం మల్లేశ్, మల్ రెడ్డి, తిరుపతి, సంగు వేణు, డి.మల్లేశం, సంతోష్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మేడ మీద నుంచి కిందకు తోసేసిన భార్య

**నిజామాబాద్ :** తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. వివాహమై ఫ్యామిలీ ఉన్నప్పటికీ పరాయి వ్యక్తిపై వ్యామోహంతో ఓ ఇల్లాలు చేసిన పని అందర్నీ షాక్కి గురి చేసింది. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసి, చనిపోలేదని తెలుసుకొని నరాల్లోకి హార్పిక్ ఇంజెక్ట్ చేసి కిరాతకంగా హతమార్చింది. దీన్ని గ్రహించిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ స్టైల్లో పోలీసులు విచారించడంతో అసలు విషయంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిజమాబాద్ శివారులో నివాసం ఉంటున్న సంధ్య, ప్రశాంత్ చాలా కాలం క్రితం వివాహమైంది. అయితే ఈ మధ్య కాలంలో వారి మధ్య తగాదాలు మొదలయ్యాయి. దీనికి సంధ్య ప్రవర్తన కారణంగా తెలుస్తోంది. ఆమె వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్టు బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న భర్త ఆమెను నిలదీయడం మొదలు పెట్టారు. ఈ విషయంలో దంపతులు ఇద్దరూ తరచూ గొడవలు పడుతుండే వారు. ఇలా నిత్యం ఇదే విషయంలో రగడ జరగుతోందన్న అసహనంతో సంధ్య తీవ్రమైన నిర్ణయం తీసుకుంది. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను వదిలించుకుంటే ఎలా ఉంటుందని స్కెచ్ వేసింది. దీనికి ప్రియుడు కూడా ఓకే చెప్పాడు. అయితే ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు ప్లాన్ చేశారు. దీనికి తన భర్తకు ఉన్న మద్యం అలవాటును వాడుకుంది. ఒక రోజు తన భర్తకు ఫుల్గా మద్యం తాగించింది. మద్యం మత్తులో ఉన్న భర్తను ప్రియుడితో కలిసి బిల్డింగ్పైకి తీసుకెళ్లింది. అక్కడి నుంచి తోసేసి హత్య చేయాలని అనుకుంది. ఇద్దరూ కలిసి ప్రశాంత్ను బిల్డింగ్ పై నుంచి తోసేశారు. అయితే అక్కడి నుంచి పడినప్పటికి గాయాలతో ఉన్న ప్రశాంత్ ప్రాణాలు ఉన్నాయి. ఇలా అయితే లాభం లేదని గ్రహించి, కొనఊపిరితో ఉన్న భర్త ప్రాణాలు తీసేందుకు మరో కిరాతకానికి ఒడిగట్టింది. బిల్డింగ్ పైనుంచి పడిపోయి గాయాలతో బాధపడుతున్న భర్తకు బాత్రూమ్లో ఉన్న హార్పిక్ ఎక్కించింది. ప్రియుడితో కలిసి సిరింజ్ సహాయంతో నరాల్లోకి హార్పిక్ ఇంజెక్ట్ చేసింది. హార్పిక్ శరీరంలోని అన్ని భాగాలకు విస్తరించింది. దీంతో ఒళ్లంతా విషపూరితమై అవయవాలు పని చేయడం మనేశాయి. దీంతో అతి దారుణంగా ప్రశాంత్ కన్నుమూశాడు. మద్యం మత్తులో బిల్డింగ్పై నుంచి పడి చనిపోయాడని అందర్నీ నమ్మించే ప్రయత్నం చేసింది. అయితే దీనిపై ప్రశాంతం కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చింది. చాలా కాలంగా కుటుంబంలో జరుగుతున్న పరిణామాలు తెలిసిన వారంతా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బాడీని పోస్టుమార్టానికి పంపిస్తే అసలు గుట్టు వెలుగు చూసింది. దీంతో సంధ్య, ఆమె ప్రియుడిని అదుపులోకి తీసుకొని విచారించారు. నేరాన్ని అంగీకరించడంతో వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచారు. పరాయి వ్యక్తి మోజులో పడి భర్త ప్రాణాలు తీస్తున్న ఘటనలు రోజు రోజుకు ఎక్కువవుతున్నాయి. దీనిపై సమాజంలో ఒక విధమైన అలజడి రేగుతోంది. కుటుంబ బంధాలపై అవగాహన లేకపోవడం, క్షణికావేశాలతోనే ఇలాంటి కేసులు పెరుగుతున్నాయని అభిప్రాయపడుతున్నారు. బంధాల కంటే సౌఖ్యాలకు, ఆర్థిక అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడమే కారణమని అంటున్నారు.




## పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ బెయిల్ పిటిషన్పై ముగిసిన వాదనలు

**తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు**

**హైదరాబాద్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కొడుకు, పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ బెయిల్ పిటిషన్పై హైకోర్టు లో వాదనలు ముగిసాయి. కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. నిందితుడు బండి భగీరథ్ తండ్రి కేంద్రమంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపుతుంది. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు ఇన్వెస్టిగేషన్ పారదర్శకంగా జరుగుతుంది.. బెయిల్పై బయటకు వస్తే సాక్షులు స్టేట్మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉంది దర్యాప్తు దశలో ఉన్నప్పుడు బెయిల్ ఇవ్వొద్దని బాధితురాలి తరుపు లాయర్ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు ముగిసాయి. నిందితుడు బండి భగీరథ్కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ వేసారు.

## ఓటు నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్.

**జయశంకర్ భూపాలపల్లి. :** స్పెషల్ ఇంటెన్సివ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం బిఎల్ఓ సదయ్య, సూపర్ వైజర్ జితేందర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, ?కలెక్టర్ రాహుల్ శర్మకు ఎన్యూమరేషన్ ఫారాలు అందచేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పోలింగ్ కేంద్రం 79 లో ఓటు హక్కు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి ఓటర్ల నుండి సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంగం ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నూతన ఓటర్ల నమోదు, మరణించిన ఓటరు పేర్లు తొలగింపు, చిరునామా మార్పులు వంటి వివరాలను పకడ్బందీగా సేకరిస్తున్నారని ప్రజలు సహకరించాలని సూచించారు.?ఈ ఎన్యూమరేషన్ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు

## ట్రాన్స్ జెండర్స్ స్వయం ఉపాధితో రాణించాలి

**జయశంకర్ భూపాలపల్లి :** ట్రాన్స్జెండర్ల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ?ఈఆర్ఎస్ పథకం కింద మహిళా శిశు, వయోవృ ద్ధులు, ట్రాన్సజెండర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈఆర్ఎస్ పథకం కింద ఎంపికైన ఒక ట్రాన్స్జెండర్ కు 75 వేల రూపాయల ఆర్థిక సహాయపు చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ?ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధితో రాణించాలని సూచించారు. సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం, ట్రాన్స్జెండర్ల సామాజిక, ఆర్థిక సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ట్రాన్స్జెండర్లు సమాజంలో ఎవరికీ తీసిపోకుండా గౌరవప్రదమైన జీవనం గడపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. వారు స్వయం ఉపాధి రంగాలలో స్థిరపడి, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తుచేశారు.?ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని, వ్యాపార లేదా ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని లబ్ధిదారునికి సూచించారు. ట్రాన్స్జెండర్లు ఆర్థిక స్వావలంబన సాధించి సమాజంలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లాలోని అర్హులైన ట్రాన్స్జెండర్లందరూ ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకుని, సకాలంలో దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని కలెక్టర్ కోరారు. ?ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి తదితరులు పాల్గొని, లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## కౌతాళం లో గురుకులం ఏర్పాటు చేయాలి రైతు కూలీ సంఘం వినతి

**కౌతాళం :** కౌతాళం మండలంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని రైతు కూలీ సంఘం నాయకులు బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణను కోరారు. ఈ మేరకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం మండలం విద్యా, సామాజిక అభివృద్ధి పరంగా వెనుకబడిన ప్రాంతంగా ఉందన్నారు. మండలంలో ఇప్పటివరకు బీసీ హాస్టల్, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల వంటి ప్రభుత్వ విద్యాసంస్థలు లేకపోవడంతో పేద, రైతు, కూలీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల మంత్రాలయం నియోజకవర్గానికి గురుకుల పాఠశాల మంజూరైన నేపథ్యంలో, దానిని కౌతాళం మండలంలో ఏర్పాటు చేసేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చొరవ చూపాలని రామకృష్ణను కోరినట్లు తెలిపారు. గురుకుల పాఠశాల ఏర్పాటైతే గ్రామీణ ప్రాంతాల రైతు, కూలీ కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య, వసతి, భోజన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, ఉన్నత విద్యకు బలమైన పునాది ఏర్పడుతుందని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు కే. జగదీష్ మరియు నాగేంద్రప్ప, రమేష్,హనుమంతప్ప, ఉలిగయ్య తెలిపారు.

## తెలంగాణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ

**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా 3,38,26,448 మంది ఓటర్లు వుండగా ఇప్పటివరకు 3,06,21,142 ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ అయ్యాయి. తెలంగాణలో 90.52 శాతం ఈఎఫ్ ల పంపిణీ పూర్తి అయింది. ఇప్పటివరకు 26,38,708 ఫారాల డిజిటైజేషన్ పూర్తి చేసారు. రాష్ట్రంలో ఈఎఫ్ ల డిజిటైజేషన్ 7.80 శాతం. నిర్మల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో 100 శాతం ఫారాల పంపిణీ అయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 34.88 శాతం డిజిటైజేషన్, కుమురం భీమ్ ఆసిఫాబాద్లో 27.91 శాతం డిజిటైజేషన్, నల్గొండలో 23.44 శాతం ఫారాల డిజిటైజేషన్ పూర్తి అయ్యాయి. ఖమ్మంలో 20.90 శాతం డిజిటైజేషన్ నమోదు అయింది. మేడ్చల్ మల్కాజిగిరిలో డిజిటైజేషన్ కేవలం 1.08 శాతం, రంగారెడ్డిలో 2.48 శాతం.. వికారాబాద్లో 2.67 శాతం నమోదయ్యాయి. హైదరాబాద్లో 47,36,669 మంది ఓటర్లు వుండగా 71.14 శాతం ఈఎఫ్ లు పంపిణీ అయ్యాయి. రంగారెడ్డి జిల్లాలో 36,99,743 మంది ఓటర్లు.. 87.35 శాతం ఫారాల పంపిణీ చేసారు.

## హైకోర్టు ఆదేశాల బేఖాతరు?..

**సీజ్ చేసిన భవనంలో యథేచ్ఛగా కార్యకలాపాలు**

**కరీంనగర్ :** కరీంనగర్ నగరంలో హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ సీజ్ చేసిన భవనంలో కార్యకలాపాలు కొనసాగుతున్నాయంటూ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. 2019 మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించి నిర్మించిన కళ్లెపెల్లి బలరాజ్కు చెందిన బహుళ అంతస్తుల భవనంపై హైకోర్టు (డబ్ల్యూ.పి. నెం. 35394/2025, తేదీ: 20-11-2025) ఆదేశాల మేరకు అధికారులు సీజ్ చేసినప్పటికీ, రెండు మూడు రోజుల్లోనే సీల్ తొలగించి భవనంలో నివాసం ఉంటున్నారని ఆయన ఆరోపించారు. హైకోర్టు ఆదేశాల అమలులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అధికార పార్టీ అండదండలు, ఓ మంత్రి ప్రమేయంతో సీజ్ తొలగించి అక్రమంగా నివాసముంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను సోమిడి వేణు ప్రసాద్ కోరారు.

# సుడా ఛైర్మన్ పదవిపై ఉత్కంఠ

కొనసాగింపా.. కొత్త ముఖానికా..?

తెర వెనుక ముమ్మర ప్రయత్నాలు..

అధిష్ఠానం నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి




**కరీంనగర్ :** కరీంనగర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) ఛైర్మన్ పదవిపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి రెండేళ్ల పదవీకాలం ఈ నెల 8తో ముగియనున్న నేపథ్యంలో తదుపరి ఛైర్మన్‌గా ఎవరికి అవకాశం దక్కనుందన్న అంశంపై జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రస్తుత ఛైర్మన్‌కే మరోసారి అవకాశం కల్పిస్తారా? లేక కొత్త నాయకుడికి బాధ్యతలు అప్పగిస్తారా? అన్న అంశంపై కాంగ్రెస్ శ్రేణుల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది.సుడా ఛైర్మన్ పదవి జిల్లా రాజకీయాల్లో ప్రతిష్ఠాత్మకమైనదిగా పరిగణించబడుతోంది. పట్టణ అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ అమలు, కొత్త లేఅవుట్ల అనుమతులు, మౌలిక వసతుల విస్తరణ, నగర పరిధి అభివృద్ధి వంటి కీలక అంశాల్లో సుడా కీలక పాత్ర పోషిస్తుంది. దీంతో ఈ పదవిని దక్కించుకునేందుకు పలువురు కాంగ్రెస్ నాయకులు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.ప్రస్తుత ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పనితీరుపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్న ప్రచారం ఒకవైపు సాగుతుండగా, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులకు అవకాశం కల్పించాలని మరో వర్గం అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పదవి కోసం తెర వెనుక రాజకీయ ప్రయత్నాలు ముమ్మరమైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.జిల్లాలో సామాజిక సమీకరణాలు, పార్టీ బలోపేతం, నాయకుల సేవలు, భవిష్యత్ రాజకీయ పరిస్థితులు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో జిల్లా కాంగ్రెస్‌లో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పించే దిశగా కూడా అధిష్ఠానం ఆలోచిస్తున్నట్లు సమాచారం.ఇప్పటికే ఆశావహులు రాష్ట్ర నాయకత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కొందరు ప్రజాప్రతినిధుల ద్వారా తమ పేర్లను పరిశీలించాలని కోరుతుండగా, మరికొందరు పార్టీ సీనియర్ నేతల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే సుడా ఛైర్మన్ నియామకంపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ముఖ్యమంత్రి, పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆమోదంతో త్వరలోనే తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. అప్పటి వరకు ప్రస్తుత ఛైర్మన్‌కు పదవీకాల పొడిగింపు లభిస్తుందా? లేక కొత్త నాయకుడికి అవకాశం దక్కుతుందా? అన్నది జిల్లాలో రాజకీయ చర్చకు కేంద్రబిందువుగా మారింది.

## వారం రోజుల పాటు ప్రాజెక్టును

# కేసీఆర్‌కు అప్పగించండి

నీరు అందించి చూపిస్తాం: కేటీఆర్



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాళేశ్వరం పర్యటనలో ఉద్రిక్తత నెలకొంది. హైదరాబాద్ నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి పంప్‌హౌస్‌కు వెళుతున్న కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతల కాన్వాయ్‌ను పోలీసులు పలుచోట్ల అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వాగ్వాదం జరిగింది. కాళేశ్వరం వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించుకుని బీఆర్ఎస్ నేతలు పంప్‌హౌస్ వైపునకు దూసుకెళ్లారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో భయం మొదలైందని, అందుకే తమ పర్యటనను అడ్డుకుంటోందని విమర్శించారు. లక్ష క్యూసెక్కుల గోదావరి జలాలు వృథాగా సముద్రంలోకి పోతుంటే, ఎగువన ఉన్న మిడ్ మానేరు, కాళేశ్వరం సహా ఏ రిజర్వాయర్‌లోనూ నీరు లేదని అన్నారు. దీంతో రైతులు విత్తనాలు కూడా వేయలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు."కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లు ఆన్ చేస్తే తెలంగాణ మొత్తం సస్యశ్యామలం అవుతుంది. మాజీ సీఎం కేసీఆర్ ఆ విధంగా ప్రాజెక్టును డిజైన్ చేశారు. ప్రభుత్వానికి చేతకాకపోతే వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగించండి, రైతులకు నీరందిస్తాం" అని కేటీఆర్ సవాల్ విసిరారు. రైతులకు నీళ్లిస్తే యూరియా, మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే సీఎం కావాలనే నీటిని వృథా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, తమను అడ్డుకోవడం ద్వారా తన అసమర్థతను బయటపెట్టుకుంటోందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని వృథాగా సముద్రంలోకి వదులుతోందని ఆరోపిస్తూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని వివరించేందుకు కేటీఆర్ ఈ పర్యటన చేపట్టారు. సుమారు 40 కార్లతో కూడిన కాన్వాయ్‌ను వరంగల్ జిల్లా పెంబర్తి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఇంత పెద్ద కాన్వాయ్‌కు అనుమతి లేదని చెప్పగా, కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాసేపు వాగ్వాదం అనంతరం కాన్వాయ్ ముందుకు సాగింది.

**నీళ్లొదలండి... ఏదైనా అయితే రాజకీయాలకు గుడ్ బై**

కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ మంత్రులు చేస్తున్న దుష్ప్రచారంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఘాటుగా స్పందిస్తూ ఛాలెంజ్ చేశారు. కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్ ఆన్ చేసి ఇతర జలాశయాలకు నీళ్లు నింపండి. ఒకవేళ దీనివల్ల ప్రాజెక్టుకు ఏమైనా ప్రమాదం తలెత్తితే బాధ్యత తీసుకుని మేం రాజకీయాల నుంచి తప్పుకుంటామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లేఖ సైతం రాస్తారని స్పష్టం చేశారు. ఆదివారం నాడు కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ నేతల బృందం ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి వద్ద ఉన్న లక్ష్మీ పంప్ హౌస్‌ను పరిశీలించడం తెలిసిందేజగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంపై, ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా నలుగురు మంత్రులపై విమర్శలు గుప్పించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు మోటర్లు ఆన్ చేస్తే రోజుకు 2 ఏఎంసీల నీటిని ఎత్తిపోయొచ్చు. మేడిగడ్డతో సంబంధం లేకుండానే నీళ్లు ఇవ్వొచ్చని చూపిస్తున్నా, రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ చంద్రబాబు స్క్రిప్ట్ ప్రకారం తెలంగాణను ఎడారిగా మార్చేందుకు నాటకాలు ఆడుతోంది. ఇకనైనా రైతుల పొట్టగొట్టే ఈ దుర్మార్గపు తీరు నశించాలని' అన్నారు. తెలంగాణలోని ఏడు జిల్లాల రైతాంగాన్ని రక్షించేందుకు తక్షణమే కాళేశ్వరం ప్రాజెక్టును వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ ఆదేశాల మేరకు తామంతా క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, ప్రభుత్వ మంత్రులు బాధ్యతారాహిత్యంగా స్పందిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ బిడ్డలమన్న కనీస సోయి కూడా లేకుండా, మంత్రులు పాత రోత మాటలు, బూతు పురాణాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనికిమాలిన మాటలు తప్ప వారి వద్ద కొత్తదనం లేదని, ప్రాజెక్టును వినియోగించాలన్న ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై చేస్తున్న లక్ష కోట్ల అవినీతి ఆరోపణలను జగదీష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడిచినా, కనీసం 10 రూపాయల అవినీతిని కూడా నిరూపించలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వం వేసిన విచారణ కమిషన్ నివేదికలను కూడా కోర్టులు తిరస్కరించాయని గుర్తు చేస్తూ, ఇప్పటికైనా అనవసరపు రాజకీయ ఆరోపణలు మాని పనులపై దృష్టి సారించాలని ప్రస్తుత ప్రభుత్వానికి హితవు పలికారురాష్ట్రంలో సాగునీటి కొరతను అధిగమించడానికి తక్షణమే కన్నెపల్లి పంప్ హౌస్‌ను ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దీనివల్ల రాష్ట్రం సస్యశామలం అవుతుందని, ముఖ్యంగా రాబోయే సూపర్ ఎల్ నినో ప్రమాదం మరియు కరువు పరిస్థితుల నుండి రైతులను కాపాడుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. కరువు వచ్చినప్పుడు ప్రజలను, రైతాంగాన్ని ఆదుకోవాలనే ప్రధాన ఉద్దేశంతోనే కేసీఆర్ కాళేశ్వరం లాంటి ప్రతిష్టాత్మక ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మించారని ఆయన గుర్తు చేశారు.గతంలో ఎన్నడూ సరిగ్గా సాగునీరు చూడని మెదక్, నల్గొండ, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి జిల్లాలకు ఈ ప్రాజెక్టు నీరు అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రాణహిత నది ఎటువంటి కరువులోనైనా ప్రజలను బతికించే జీవనది అని, అది గోదావరిలో కలిసే చోటనే కేసీఆర్ గారు ఒక గొప్ప విజన్, వ్యూహంతో ఈ ప్రాజెక్టును నిర్మించారని జగదీష్ రెడ్డి గారు వివరించారు. ప్రస్తుతం ఎస్ఆర్ఎస్పీకి నీరు రావడం ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున, కాళేశ్వరం నీటిని వినియోగించుకోవడం ఇప్పుడు అనివార్యం అన్నారు.

# కాళేశ్వరం అవినీతిపై మౌనం ఎందుకు



**హైదరాబాద్ :** జనసంఘ్ స్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తదితర నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశ సమైక్యత కోసం ముఖర్జీ చేసిన త్యాగాలు మరువలేనివని ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పొలిటికల్ డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరించినా మరమ్మతులు చేపట్టకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంటే.. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఆ అవినీతిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు. మరోవైపు హైడ్రా కూల్చివేతల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. హైడ్రా కేవలం పేదల ఇళ్లను టార్గెట్ చేస్తోందని... ఎంఐఎం నేతలకు చెందిన ఫాతిమా విద్యాసంస్థల అక్రమ కట్టడాలపై కోర్టులు తప్పుబట్టినా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్-ఎంఐఎం దోస్తీ వల్లే ఈ పక్షపాతమని... హైడ్రా అందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయాలని, లేనిపక్షంలో విపక్షాల అక్రమాలపై రాష్ట్రవ్యాప్త పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

## జిల్లాలో "సర్" కార్యక్రమం పారదర్శకంగా జరుగుతోంది.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**

**జయశంకర్ భూపాలపల్లి :** జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం అత్యంత పారదర్శకంగా, చురుకుగా జరుగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్రియ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.?ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటర్లను చేర్చడం, మరణించిన వారి పేర్లను ఓటరు జాబితా నుండి తొలగించడం మరియు ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు మార్పులు, చేర్పులు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.?ఫారాల పంపిణీ మరియు స్వీకరణజిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 98 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యూమ రేషన్ ఫారాలను పూర్తి చేసి, తిరిగి స్వీకరించే ప్రక్రియ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోందని తెలిపారు.?డిజిటలైజేషన్ ప్రక్రియ సేకరించిన ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ సమాంతరంగా పకడ్బందీగా సాగుతోందని, ఇప్పటివరకు 9 శాతం డిజిటలైజేషన్ పూర్తయినట్లు తెలిపారు. దీనివల్ల ఓటర్ల జాబితా మరింత ఖచ్చితత్వంతో రూపొందుతుందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 317 మంది బూత్ లెవల్ అధికారులు ఈ ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఓటర్లకు మరియు ప్రజలు ఏదేని సలహాలు, సూచనలకు బూతు స్థాయి సిబ్బందిని కానీ మునిసిపల్, తహసీల్దార్ కార్యాలయాలను సంప్రదించొచ్చని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో తగిన సహాయం అందిస్తారని తెలిపారు.ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియపై ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, ఇది పూర్తిగా నిబంధనలకు లోబడి, అత్యంత పారదర్శకంగా జరుగుతున్న ప్రక్రియ అని, అర్హులైన వారందరూ తమ వివరాలను సకాలంలో అందించి, ఓటు హక్కు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలి

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐ టీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో జీవించాలని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని ప్రార్థించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తాయని, ప్రజల్లో ఐకమత్యం, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ధన్వాడ గ్రామ ప్రజలు ఐక్యంగా కలిసి దేవాలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పంటలతో సుభిక్షంగా ఉండాలని, యువతకు మంచి అవకాశాలు లభించాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబురి చేతుల మీదుగా ఆడపడుచులకు చీరలు పంపిణీ చేశారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**---గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్**

**చొప్పదండి :** భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం ఆయనకు ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబూజీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంత్రి మహేందర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో, స్వతంత్ర భారత నిర్మాణంలో బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రక్షణ, వ్యవసాయ శాఖల మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాయని, ముఖ్యంగా హరిత విప్లవం విజయవంతం కావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.సమాజంలో అణచివేతకు గురైన దళిత, పీడిత వర్గాల హక్కుల కోసం, వారి సామాజిక సమానత్వం కోసం బాబూజీ జీవితాంతం పోరాడారని వక్తలు పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు,సర్పంచ్ లు రాచమల్ల రవి, దాసరి శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల రాజన్న, బైరిశెట్టి సంపత్,రాచమల్ల భాస్కర్,రేండ్ల రాజి రెడ్డి,కోలేపాక స్వామి,కోలేపాక మల్లేశం,తాళ్ల శ్రీనివాస్,గుండవేని తిరుపతి,ధీకొండ మధు,గంగాధర ప్రవీణ్,అత్తపురం తిరుపతి,తాళ్ల అంజయ్య,గంగాధర శ్రీకాంత్,శనిగరపు నర్సయ్య,కడారి కుమార్,లంకదాసరి చాణక్య మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ - పీజీ కళాశాలకు జాతీయ స్థాయి "బెస్ట్ ప్లేస్‌మెంట్ అండ్ కెరీర్ డెవలప్‌మెంట్ అవార్డు- 2026"

**కరీంనగర్ :** కరీంనగర్‌కు చెందిన అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ ఢ పీజీ కళాశాల జాతీయ స్థాయి "బెస్ట్ ప్లేస్‌మెంట్ అండ్ కెరీర్ డెవలప్‌మెంట్ ? ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డు? 2026"ను సొంతం చేసుకుంది. గురుగ్రామ్‌లో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డ్స్?2026 కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ వూటుకూరి రవీందర్ రెడ్డి ఈ అవార్డును స్వీకరించారు. ఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ భారత క్రికెటర్ సందీప్ పాటిల్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధి, ఉత్తమ ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తున్నందుకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఛైర్మన్ వూటుకూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధి, నాణ్యమైన విద్య, అత్యుత్తమ కెరీర్ అవకాశాల కల్పనకు మరింత అంకితభావంతో కృషి చేస్తామని తెలిపారు.

## శ్రమదానంతో ముళ్లపొదలను తొలగించిన వాకర్స్..

**హుజురాబాద్ :** ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా హుజురాబాద్ మునిసిపల్ పరిధిలోని సైదాపూర్ రోడ్ లో గల ఎస్సారెస్పీ కెనాల్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు శ్రమదానంతో ముళ్ళ పొదలను తొలగించారు. గత కొన్నాళ్లుగా కెనాల్ వాకర్స్ కు వాకింగ్ చేసేందుకు ముళ్ళ చెట్లు ఇతర చెట్ల కొమ్మలు గుంతలు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని సంబంధిత మున్సిపల్ అధికారులకు సిబ్బందికి వాకర్స్ నాయకులు పలుమార్లు తెలిపినప్పటికీ పట్టించుకోకపోవడంతో వారే స్వయంగా సమాధానంతో ముళ్లపదలను ఇతర చెట్ల కొమ్మలను తొలగించి బురద ఉన్నచోట మొరంతో నింపారు. కెనాల్ వాకర్స్ సుమారు వందమంది నిత్యం వాకింగ్ చేస్తూ తమకు ఎదురయ్యే ఇబ్బందులపై మున్సిపల్ సిబ్బంది దృష్టికి పలమాలు తీసుకువెళ్లిన కుంటి సాకులు చెబుతూ ముళ్లపొదలను తొలగించకపోవడంతో వాకర్స్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రైతులకు, ఇప్పల నర్సింగాపూర్, కాట్రపల్లికి కెనాల్ మీదుగా వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు లేకుండా శ్రమదానంతో రోడ్డును బాగు చేశారు. అయినప్పటికీ పెద్దపెద్ద ముళ్ళ చెట్లు అక్కడక్కడ ఈదురు గాలులకు రోడ్డుపైకి వచ్చి ఇబ్బంది కలిగిస్తున్నాయని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి పూర్తిస్థాయిలో జెసిబితో ముళ్ళ చెట్లను తొలగించి వాకర్స్ కు వాకింగ్ చేసేలా సౌకర్యాలు కల్పించాలని వాకర్స్ నాయకులు మండల యాదగిరి, రవీందర్ రెడ్డి, రవీందర్రావు, బుచ్చి రాజం, మహేంద్ర చారి, పెద్దన్న చారి, సోము, కనుకయ్య, రాజు, ఇస్మాయిల్, మొగిలి, శ్రీకాంత్, శ్రీధర్ చారి, విజేందర్ తదితరులు విజ్ఞప్తి చేశారు.

# బిజినెస్

## మైక్రోసాఫ్ట్‌లో 4,800 మంది ఉద్యోగుల తొలగింపు!




టెక్ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రేసు తీవ్రతరమవుతున్న వేళ ప్రముఖ సాఫ్ట్‌వేర్ దిగ్గజం 'మైక్రోసాఫ్ట్' సంచలన నిర్ణయం తీసుకుంది. సంస్థ అంతటా సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు, ఏఐ మౌలిక సదుపాయాలపై భారీగా పెరుగుతున్న పెట్టుబడులను తట్టుకునేందుకు వీలుగా ఉద్యోగాల కోతకు శ్రీకారం చుట్టింది. తన మొత్తం శ్రామిక శక్తిలో 2.1 శాతం అంటే సుమారు 4,800 మంది ఉద్యోగులను విధుల్లోంచి తొలగిస్తున్నట్లు సంస్థ అధికారికంగా ప్రకటించింది.

**రూ.58 లక్షల కోట్లకు చేరిన ఏఐ ఖర్చులు**

ప్రస్తుత ఏడాది ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజాల ఏఐ వ్యయాలు ఏకంగా 700 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.58.8 లక్షల కోట్లు) చేరుకున్నాయి. అయితే, ఈ భారీ పెట్టుబడులకు తగ్గట్టుగా రాబడులను (ఆర్ఓఐ) చూపించాల్సిన ఒత్తిడి కంపెనీలపై తీవ్రంగా ఉంది. మరోవైపు, వ్యాపార సామర్థ్యాన్ని పెంచేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వాడుతుండటంతో మానవ వనరుల అవసరం తగ్గుతోంది. కేవలం మైక్రోసాఫ్ట్ మాత్రమే కాకుండా ఈ ఏడాది అమెజాన్, మెటా ప్లాట్‌ఫామ్స్ వంటి ఇతర బిగ్ టెక్ కంపెనీలు సైతం వేలాది మంది ఉద్యోగులను తొలగించిన సంగతి తెలిసిందే.

## హైదరాబాద్-రియాద్ మధ్య డైరెక్ట్ ఫ్లైట్

హైదరాబాద్, జూలై 6: సౌదీ అరేబియాకు చెందిన చౌక విమానయాన సంస్థ ఫ్లైదిల్..దేశీయ విమానయాన రంగంలోకి అడుగుపెట్టింది. తన తొలి సర్వీసును రియాద్ నుంచి డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసును హైదరాబాద్‌కు ప్రారంభించింది. తన తొలి విమాన సర్వీసు జీఎమ్మార్





హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ఉదయం దిగింది. రియాద్‌లో రాత్రి 11.20 గంటలకు బయలుదేరనున్న విమాన సర్వీసు ఆ మరుసటి రోజు హైదరాబాద్‌కు ఉదయం 6.50 గంటలకు చేరుకోనున్నది. తిరుగు ప్రయాణంలో హైదరాబాద్‌లో ఉదయం 7.55 గంటలకు బయలుదేరి 11.05 గంటలకు రియాద్ చేరుకోనున్నది.

# మొబైల్ చార్జీల మోత..!

**త్వరలో 12-15% పెరుగనున్న టారిఫ్‌లు..**

**అన్ని రకాల ప్లాన్లు ప్రియం**

**యూజర్లపై మరింత భారం**




**న్యూఢిల్లీ** : టెలికాం రంగ సంస్థలు మరోసారి చార్జీల మోత మోగించనున్నాయి. త్వరలో మొబైల్ టారిఫ్‌లు మరో 12-15 శాతం పెరిగే వీలుందని తెలుస్తున్నది మరి. ఈ ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికానికి (ఏప్రిల్-జూన్)గాను సెంట్రమ్ ఇన్‌స్టిట్యూషనల్ రిసెర్చ్ తాజాగా టెలికాం, ఇంటర్నెట్ రంగాలకు సంబంధించి ఓ సమీక్ష నివేదికను విడుదల చేసింది. ఇందులో రాబోయే 3-4 నెలల్లో అన్ని రకాల ప్లాన్ల రీచార్జ్ ధరలు ఎగబాకే అవకాశాలున్నట్టు ఈ బ్రోకరేజీ సంస్థ పేర్కొన్నది. ఇదే జరిగితే వినియోగదారులపై మరింత భారం పడటం ఖాయం.

**అనుకూల వాతావరణం**

ప్రస్తుతం దేశీయ టెలికాం ఇండస్ట్రీలో 4 సంస్థలే ఉన్నాయి. అందులో రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా ప్రైవేట్ రంగానికి చెందినవైతే, బీఎస్ఎన్ఎల్ ప్రభుత్వ రంగానికి చెందినది. ఒకప్పటితో పోల్చితే భారతీయ టెలికాం సంస్థల సంఖ్య భారీగానే పడిపోయింది. మార్కెట్.. కన్సాలిడేషన్ మోడ్‌లో ఉండటంతో పోటీ వాతావరణం కూడా పెద్దగా లేకుండాపోయింది. ఇదే మొబైల్ టారిఫ్‌ల పెంపునకు దోహదం చేస్తున్నదన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ విశ్లేషకుల నుంచి వినిపిస్తున్నాయిప్పుడు. ఇక గతంలో అన్ని రకాల కాలవ్యవధులతో కూడిన ప్లాన్ల రీచార్జ్ రేట్లు తక్కువగానే ఉండేవి. అయితే 2జీ, 3జీ, 4జీ, 5జీ.. ఇలా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి వస్తున్నకొద్దీ ధరలు సైతం పెరుగుతున్నాయి.

**స్పెక్ట్రమ్ ఖర్చులతో..**

ప్రస్తుతం దేశంలో 4జీ, 5జీ మొబైల్ వినియోగదారులే ఎక్కువగా ఉండగా.. జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు 90 శాతానికిపైగా జిల్లాల్లో 5జీ నెట్‌వర్క్‌ను కలిగి ఉన్నాయని సెంట్రమ్ చెప్తున్నది. 5జీ కవరేజీ విషయంలో వొడాఫోన్ ఐడియా కూడా వేగం పెంచింది. ఈ నేపథ్యంలో స్పెక్ట్రమ్ (రేడియో తరంగాలు) కోసం ఆయా సంస్థలు భారీగానే ఖర్చు చేయాల్సి వస్తున్నది. దీంతో వాటిని రాబట్టుకోవడానికి చార్జీల పెంపు టెలికాం ఆపరేటర్లకు తప్పనిసరిగా మారుతున్నదని, మార్కెట్‌లో పరిమిత స్థాయిలోనే కంపెనీలుండటం, అన్నీ ఒకే దారిలో వెళ్తుండటంతో వినియోగదారులకూ వేరే మార్గం ఉండటం లేదని విశ్లేషకులు అంటున్నారు. గడిచిన కొన్నేండ్లలో ప్లాన్ల ధరలు దాదాపు 150 శాతం పెరిగాయి.

**ఏఆర్పీయూ పైపైకి..**

పెరుగుతున్న స్మార్ట్‌ఫోన్ల వినియోగంతో హైస్పీడ్ ఇంటర్నెట్‌కూ గిరాకీ పెరుగుతున్నది. ఈ క్రమంలోనే ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ప్రైవేట్ రంగ టెలికాం కంపెనీలకు ఒక్కో వినియోగదారుడి నుంచి వచ్చే సగటు ఆదాయం (ఏఆర్పీయూ) 1-1.5 శాతం పెరుగవచ్చని సెంట్రమ్ అంచనా వేస్తున్నది. 5జీ సేవలు అందుబాటులోకి రావడంతో చాలామంది కస్టమర్లు తమ స్మార్ట్‌ఫోన్లనూ ఆ మేరకు అప్‌గ్రేడ్ చేసేసుకుంటున్నారు. దీంతో 4జీతో పోల్చితే ధర ఎక్కువ చెల్లించి 5జీ ప్లాన్లను కొనేస్తున్నారు. ఫలితంగా టెల్కోల ఏఆర్పీయూ పెరుగుతూపోతున్నది.

**బీఎస్ఎన్ఎల్ వెనుకంజ..**

జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలతో పోల్చితే బీఎస్ఎన్ఎల్ వెనుకబడిపోతున్నది. నిజానికి ప్రైవేట్ రంగ టెల్కోలతో చూస్తే బీఎస్ఎన్ఎల్ ప్లాన్ల ధరలు చాలా చౌక. కానీ అంతటా నెట్‌వర్క్ లేకపోవడం, ఉన్నా సరిగా పనిచేయకపోవడం.. కస్టమర్లను బీఎస్ఎన్ఎల్ వైపునకు చూడనివ్వడం లేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచీ ఆశించిన స్థాయిలో మద్దతు లేకపోవడంతో స్పెక్ట్రమ్ వేలంలో వెనుకబడిపోవాల్సి వస్తున్నదని, ఇది కంపెనీని ఆర్థికంగా దెబ్బతీస్తున్నదన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. ప్రైవేట్ రంగ సంస్థలు 5జీ విస్తరణలో దూసుకుపోతుంటే.. బీఎస్ఎన్ఎల్ మాత్రం 4జీ దగ్గరే తంటాలు పడుతున్నది. ఈ పరిణామం కూడా బీఎస్ఎన్ఎల్ నుంచి కస్టమర్లను ఇతర సంస్థల దిశగా నడిపిస్తున్నది. 'ఎయిర్‌టెల్, జియోలకు కస్టమర్లు క్యూ కడుతున్నారు. వొడాఫోన్ ఐడియాకూ వినియోగదారులు క్రమంగా పెరుగుతున్నారు. జియో 70 లక్షలు, ఎయిర్‌టెల్ 50 లక్షలు, వొడాఫోన్ ఐడియా 2 లక్షల కస్టమర్లను గడిచిన త్రైమాసికంలో పెంచుకోవచ్చని అంచనా' అంటూ సెంట్రమ్ లెక్కలే.. బీఎస్ఎన్ఎల్ దుస్థితికి అద్దం పడుతున్నాయి.

## ఇక సహకార జీవిత బీమా సంస్థ




**న్యూఢిల్లీ:** సహకార రంగంలో జీవిత బీమా కంపెనీని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. బీమా రంగంలో కూడా సహకార సంస్థలు వృద్ధి చెందడానికి ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. ఎరువులకు సంబంధించిన కోఆపరేటివ్ ఇఫ్కో ఇప్పటికే జాయింట్ వెంచర్ (ఇఫ్కో--టోకియో) ద్వారా బీమా రంగంలో కార్యకలాపాలు నిర్వహిస్తోందని సహకార శాఖ ఐదో వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశీయంగా 26 జీవిత బీమా సంస్థలు ఉన్నాయి. మరోవైపు, కోఆపరేటివ్ మోడల్‌గా ప్రవేశపెట్టిన భారత్ ట్యాక్సీ సేవలను వచ్చే రెండేళ్లలో 500 నగరాలకు విస్తరించనున్నట్లు మంత్రి వివరించారు. ప్రస్తుతం ఢిల్లీ, లక్నో, చండీగఢ్, ముంబై తదితర నగరాల్లో ఇవి అందుబాటులో ఉండగా.. త్వరలో రాంచీ, పాట్నా, భోపాల్ మొదలైన నగరాల్లోనూ ప్రవేశపెట్టనున్నట్లు షా చెప్పారు. భారత్‌లో 30 కోట్ల మంది పైగా సభ్యులతో 8.5 లక్షల పైచిలుకు సహకార సంఘాలు ఉన్నాయి. కోఆపరేటివ్ రంగంలో మానవ వనరుల సమస్యను పరిష్కరించేందుకు గుజరాత్‌లోని ఆనంద్‌లో ఏర్పాటు చేస్తున్న త్రిభువన్ సహకారి యూనివర్సిటీ తోడ్పడుతుందని మంత్రి చెప్పారు. బ్యాంకింగ్, డెయిరీ, మార్కెటింగ్ తదితర విభాగాల్లో ఈ వర్సిటీ నిపుణులను తయారు చేస్తుందని వివరించారు.

# హైహై హాలండ్.. బైబై బ్రెజిల్

**ప్రిక్వార్టర్స్‌లోనే ఓడిన ఐదుసార్లు చాంపియన్**

**అర్లింగ్ డబుల్ ధమాకా**

**తొలిసారి క్వార్టర్ ఫైనల్‌కు నార్వే**



ఫిఫా ప్రపంచకప్‌లోనే అతి పెద్ద సంచలనం. అండర్‌డాగ్ నార్వే.. సాకర్‌లో మేటి జట్టు బ్రెజిల్ పని పట్టింది. న్యూజెర్సీ స్టేడియంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన హోరాహోరీ నాకౌట్ పోరులో 2-1 తేడాతో సాంబా టీమ్‌ను చిత్తు చేసింది. నార్వే స్టార్ స్ట్రైకర్ అర్లింగ్ హాలండ్ సెకండాఫ్‌లో (79, 90వ నిమిషాల్లో) రెండు అద్భుత గోల్స్‌తో విరుచుకుపడి మాజీ చాంపియన్లను ఇంటిదారి పట్టించాడు. బ్రెజిల్ దిగ్గజం నెయ్‌మార్ (90ం10వ ని)కొట్టిన ఏకైక గోల్ ఆ జట్టుకు ఓటమి తప్పించలేకపోయింది. సాకర్ చరిత్రలో టాప్ టీమ్స్‌ను పడగొట్టి.. ఎన్నో అద్భుత విజయాలు సాధించిన బ్రెజిల్.. నార్వే కోటను మాత్రం బద్దలు కొట్టలేకపోతోంది. 1988 నుంచి రెండు వరల్డ్‌కప్స్ సహా ఆ జట్టుతో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో ఒక్కసారి కూడా నెగ్గలేకపోవడం గమనార్హం. ఇక, తొలిసారి క్వార్టర్ ఫైనల్ చేరిన నార్వే.. ఈ నెల 11న ఇంగ్లండ్‌తో తలపడనుంది.

**సెకండాఫ్‌లో ధమాకా**

ఈ మ్యాచ్ తొలి 45 నిమిషాలు గోల్ లేకుండా ముగిసినప్పటికీ డ్రామాకు ఏమాత్రం కొదవ లేదు. ఆట ఆరంభంలోనే నార్వే ఆటగాడు సాండర్ బెర్గ్ బంతిని నెట్‌లోకి పంపినా.. రిఫరీ ఆఫ్‌సైడ్‌గా ప్రకటించడంతో ఆ టీమ్‌కు నిరాశ ఎదురైంది. ఆ తర్వాత బ్రెజిల్‌కు సువర్ణావకాశం లభించింది. బాక్స్ లోపల మాథ్యూస్ కున్హాను నార్వే డిఫెండర్ క్రిస్టోఫర్ అజెర్ కిందపడేయడంతో బ్రెజిల్‌కు పెనాల్టీ లభించింది. తన అంతర్జాతీయ కెరీర్‌లో మొదటి పెనాల్టీ కిక్ తీసుకున్న బ్రూనో గిమారెస్ కొట్టిన పేలవ షాట్‌ను నార్వే గోల్‌కీపర్ ఓర్జన్ నైలాండ్ సులభంగా అడ్డుకున్నాడు. సూపర్ ఫామ్‌లో ఉన్న వినిషియస్ జూనియర్, మార్టిన్ ఒడెగార్డ్ కొట్టిన షాట్లను కూడా తిప్పికొట్టాడు. ఈ మ్యాచ్‌లో బ్రెజిల్ 35 శాతం మాత్రమే బంతిని తన ఆధీనంలో ఉంచుకోగలిగింది. అటు నార్వే బంతినిపై పైచేయి సాధించినా ఫస్టాఫ్‌లో గోల్ కొట్టలేకపోయింది. విరామం తర్వాత బ్రెజిల్ కోచ్ కార్లో అన్సెలోటి వ్యూహాత్మకంగా గాబ్రియేల్ మార్టినెల్లి స్థానంలో సీనియర్ స్టార్ నెయ్‌మార్‌ను మైదానంలోకి దించాడు. తన రాకతో బ్రెజిల్ ఎటాకింగ్‌లో వేగం పెరిగినా నార్వే డిఫెన్స్ గట్టిగా నిలబడింది. ఇంకోవైపు నార్వే ఫార్వర్డ్స్ బ్రెజిల్ డిఫెన్స్‌లోకి చొచ్చుకెళ్లి దాడుల తీవ్ర పెంచారు. ఈ క్రమంలో ఆండ్రియాస్ షెల్డెరప్ ఎడమ వైపు నుంచి అందించిన అద్భుతమైన క్రాస్‌ను అందుకున్న హాలండ్ బ్రెజిల్ డిఫెండర్ గాబ్రియేల్ కంటే ఎత్తుగా ఎగిరి బుల్లెట్ లాంటి హెడర్ గోల్ కొట్టాడు. అక్కడి నుంచి బ్రెజిల్ స్కోరు చేసేందుకు ఎంత ట్రై చేసినా .. నిర్ణీత 90 నిమిషాల్లో నార్వే డిఫెన్స్‌ను బ్రేక్ చేయలేకపోయింది. ఇంకోవైపు ఇంజూరీ టైమ్‌లో షెల్డెరప్ ఇచ్చిన పాస్‌ను హాలండ్ క్లాసిక్ టచ్‌తో గోల్ పోస్ట్ రైట్ కార్నర్‌లోకి పంపి నార్వే ఆధిక్యాన్ని డబుల్ చేశాడు. అప్పటికే బ్రెజిల్ ఆటగాళ్లు, ఫ్యాన్స్ తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. మ్యాచ్ ఆఖరి క్షణాల్లో బ్రెజిల్‌కు మరో పెనాల్టీ లభించింది. దాన్ని నెయ్‌మార్ గోల్‌గా మలిచినా అప్పటికే పూడ్చలేని నష్టం జరిగిపోయింది.

**కప్పు లేకుండానే కథ ముగిసె**

మెగా టోర్నీలో అనూహ్య ఓటమి తర్వాత బ్రెజిల్ సూపర్ స్టార్ నెయ్‌మార్ జూనియర్ తన ఇంటర్నేషనల్ కెరీర్‌కు వీడ్కోలు ప్రకటించడం ఆ జట్టు అభిమానుల బాధను రెట్టింపు చేసింది. 2010లో అమెరికా గడ్డపైనే యూఎస్ఏ జట్టుతో ఫ్రెండ్లీ మ్యాచ్‌తో అరంగేట్రం చేసిన దిగ్గజం అదే దేశంలో తన ఆట ముగించాడు. 'వరల్డ్‌కప్ నెగ్గాలన్నది నా కల. దాని కోసంచాలా ప్రయత్నించాను. ఇప్పుడు నా పోరాటం ముగిసింది. ఇక్కడే కెరీర్ ఆరంభించాను.. ఇక్కడే ముగిస్తున్నా' అని నెయ్‌మార్ మ్యాచ్ తర్వాత భావోద్వేగంతో చెప్పాడు. తన 16 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌లో నెయ్‌మార్ ఈ తరం మేటి ఆటగాళ్లలో ఒకడిగా, బ్రెజిల్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. మైదానంలో మెరుపు వేగంతో కదులుతూ అనుకోని దిశల్లోకి టర్న్ అవుతూ ప్రత్యర్థులను ఆశ్చర్యపరచడం.. బంతిని తన కాలికి అతుక్కున్నట్లుగా డ్రిబ్లింగ్ చేయడం, డిఫెండర్లను ఏమార్చి ముందుకు వెళ్లడంలో అతను దిట్ట. బంతిని పైకి లేపి, డిఫెండర్ల తల మీదుగా పంపే రెయిన్‌బో ఫ్లిక్ వంటి నైపుణ్యాలతో ఎంతో మంది ఫ్యాన్స్‌ను సంపాదించుకున్నాడు.

జాతీయ జట్టు తరఫున 130 మ్యాచ్‌లు ఆడిన అతను 80 గోల్స్ కొట్టి మరో 59 అసిస్టులు చేశాడు. కెప్టెన్‌గా బ్రెజిల్‌కు 2013 ఫిఫా కన్ఫెడరేషన్స్ కప్ అందించిన అతను 2016 రియో ఒలింపిక్స్‌లో సొంతగడ్డపై జట్టుకు స్వర్ణం సాధించిపెట్టాడు. కానీ, వరల్డ్ కప్ కలను నెరవేర్చుకోలేకపోయాడు. అతని కెరీర్‌ను గాయాలు వెంటాడాయి. ఈ కారణంగానే తన ప్రతిభకు నెయ్‌మార్ సంపూర్ణ న్యాయం చేయలేకపోయాడు. లియోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో అంత టాలెంట్ ఉన్నా.. ఈ ఇద్దరి మాదిరి సక్సెస్‌ను అందుకోలేకపోయాడు. కొన్నిసార్లు బ్రెజిల్ అతనిపై అతిగా అంచనాలు, భారం మోపి దెబ్బతిన్నది. 2014 సొంతగడ్డపై వరల్డ్‌కప్‌లో తొలి నాలుగు మ్యాచ్‌ల్లో ఐదు గోల్స్ కొట్టిన తర్వాత నెయ్‌మార్ క్వార్టర్ ఫైనల్లో గాయపడి స్ట్రెచర్‌పై బయటికి వెళ్లడం.. తను లేకుండా సెమీస్ ఆడిన బ్రెజిల్ 1-7తో జర్మనీ చేతిలో చిత్తవడం సాంబా అభిమానులకు ఇప్పటికీ చేదు జ్ఞాపకాలే. మొత్తంగా దశాబ్ద కాలంగా బ్రెజిల్ బలం.. బలహీనత అయిన నెయ్‌మార్ ఇప్పుడు పూర్తిగా దూరమైన తర్వాత ఆ జట్టు ఎలా ముందుకు వెళ్తుందో చూడాలి.

ఫిఫా ప్రపంచకప్‌లో బ్రెజిల్ జట్టు 1990 తర్వాత క్వార్టర్స్‌కు ముందే ఇంటిదారి పట్టడం ఇదే తొలిసారి.

2002 ఫైనల్లో జర్మనీని ఓడించి ట్రోఫీ నెగ్గిన తర్వాత ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో బ్రెజిల్ యూరోపియన్ ప్రత్యర్థుల చేతిలో ఓడిపోవడం ఇది ఏడోసారి.

వరల్డ్ కప్‌లో బ్రెజిల్‌ను నార్వే ఓడించడం ఇది రెండోసారి. 1998 ఎడిషన్‌లో 2-1తో గెలిచింది. మరో మూడు ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల్లో ఓసారి గెలిచి రెండింటిని డ్రా చేసుకుని అజేయంగా నిలిచింది.

ఈ వరల్డ్‌కప్‌లో నార్వే స్టార్ హాలండ్‌కు ఇది 6వ గోల్. తన తొలి నాలుగు ప్రపంచకప్ మ్యాచ్‌ల్లోనూ వరుసగా గోల్స్ సాధించిన 8వ యూరోపియన్ ఆటగాడిగా అతడు రికార్డు సృష్టించాడు.

# స్పోర్ట్స్

## ఇంగ్లండ్ తగ్గేదేలే..



మెక్సికో సిటీ: వరల్డ్ కప్ ఫేవరేట్‌లలో ఒకటైన ఇంగ్లండ్ సైతం క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. మెక్సికో అభిమానులు స్టేడియానికి పోటెత్తగా ఆసాం తం నువ్వానేనా అన్నట్టుగా సాగిన ప్రిక్వార్టర్స్‌లో హ్యారీ కేన్ సేన 3-2తో ఆతిథ్య జట్టును ఓడించి టోర్నీలో తదుపరి దశకు ముందంజ వేసింది. మ్యాచ్ ముందు రోజు రాత్రి మెక్సికో అభిమానులు ఇంగ్లిష్ ఆటగాళ్ల నిద్ర, ఏకాగ్రతను దెబ్బతీసేందుకు ఇంగ్లండ్ బస చేస్తున్న హోటల్ ముందుకు వచ్చి డ్రమ్స్, బాణాసంచాతో భారీ శబ్దాలు చేశారు. కానీ మ్యాచ్‌లో ఇంగ్లండ్ మాత్రం గోల్స్‌తో వారికి దీటైన సమాధానమిచ్చింది. ఇంగ్లిష్ మిడ్‌ఫీల్డర్ జూడ్ బెల్లింగ్‌హామ్ (36వ, 38వ నిమిషంలో) 98 సెకన్ల వ్యవధిలో రెండు గోల్స్ చేయగా ఆ జట్టు సారథి హ్యారీ కేన్ (60వ) ఓ గోల్ కొట్టాడు. ఈ టోర్నీలో కేన్‌కు ఇది ఆరో గోల్ కాగా వరల్డ్ కప్స్‌లో 14వది కావడం విశేషం. మెక్సికో తరఫున జులియన్ క్వినోన్స్ (42వ), జిమెనెజ్ (69వ) తలా ఓ గోల్ చేశారు.

## క్యాడీ క్లాష్ గోల్ఫ్ విన్నర్ ప్రేమ్

**హైదరాబాద్,** ఆట ప్రతినిధి: టీ గోల్ఫ్ ఫౌండేషన్ నిర్వహించిన 4వ ఎడిషన్ క్యాడీ క్లాష్ గోల్ఫ్ టోర్నమెంట్‌లో ప్రేమ్, మహమూద్ సత్తా చాటారు. గోల్ఫ్ ఆటలో కీలక పాత్ర పోషిస్తూ తెరవెనుక ఉంటున్న క్యాడీల ప్రతిభను గుర్తించేందుకు నిర్వహించిన ఈ ఈవెంట్‌లో హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్, బౌల్డర్ హిల్స్, బెప్టా , హల్దీ వంటి ప్రముఖ క్లబ్‌ల నుంచి 140 మందికి పైగా క్యాడీలు వివిధ విభాగాల్లో పోటీ పడ్డారు. సోమవారం ముగిసిన టోర్నీలో బెప్టాకు చెందిన ప్రేమ్ (75 పాయింట్లు) గ్రాస్ విజేతగా , హెచ్‌జీఏకు చెందిన మహమూద్ రన్నరప్‌గా నిలిచారు. షా ఫైసల్, మేఘనాథ్ హ్యాండిక్యాప్ కేటగిరీల్లో టాప్ ప్లేస్ సొంతం చేసుకోగా.. క్లోజెస్ట్ టు ది పిన్ అవార్డును జి. మహేష్ సాధించాడు. విజేతలకు టిగోల్ఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎన్ఆర్ఎన్ రెడ్డి, ఎమార్ ఇండియా బిజినెస్ హెడ్ మధుసూదన్ రావు అవార్డులు అందించారు





# కష్టాల్లో కాపాడేవాడే నిజమైన రాజు'.. ట్రైలర్ రిలీజ్

రుత్విక్, విశాఖ ధిమాన్ జంటగా వస్తోన్న లేటేస్ట్ మూవీ రాజా ది రాజా. ఈ చిత్రానికి అనిల్ బోయిడపు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను వృందావన్ క్రియేషన్స్ బ్యానర్‌లో దాసరి నిహారిక నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్.


ఈ ట్రైలర్ చూస్తుంటే రాజు అనే కాన్సెప్ట్ ప్రధానంగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. రాజుల కాలానికి.. ప్రజెంట్‌కు లింక్ పెట్టి ఈ కథను రూపొందించినట్లు ట్రైలర్‌లో కనిపిస్తోంది. లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఈ కథలో ఉండనున్నాయని ట్రైలర్‌లో చూపించారు. ఈ సినిమాకు మార్క్ కె రాబిన్ సంగీతమందించారు. ఈ మూవీలో సాయి కుమార్, నరేశ్, అవసరాల శ్రీనివాస్, విష్ణు, పార్వతీశం, రాజశ్రీ నాయర్, రోహిణి, భద్రం, మైమ్ మధు, ఆనంద్ కీలక పాత్రల్లో నటించారు. ఇంకెందుకు ఆలస్యం ట్రైలర్ మీరు కూడా చూసేయండి.

# అఖిల్‌పై ఆ భయం ఉండేది.. 'లెనిన్' చూసి ఆశ్చర్యపోయా : నాగార్జున



"లెనిన్' రాయలసీమ కథ. సింపుల్‌గా చెప్పాలంటే సీమలో జరుగుతున్న మహాభారతం. ఈ సినిమాకు ముందు అఖిల్ ఎక్కువగా అర్బన్ ఫిల్మ్స్ చేశాడు. మరి... ఈ సినిమాకి సూట్ అవుతాడా? అని ముందు నాకు భయంగా ఉండేది. కానీ సినిమా చూశాక, నేను కాదు... అందరూ ఆశ్చర్యపోయారు. 'లెనిన్' రోల్‌లోకి అఖిల్ వెళ్లిపోయాడు. సినిమా చూసిన తర్వాత లెనిన్ స్నేహాన్ని, ప్రేమను, పగని కూడా ప్రేమిస్తారు. లెనిన్ ను మీరు ఇంటికి తీసుకెళ్లిపోతారు. మీకు అఖిల్ కనపడడు... 'లెనిన్ ' కనిపిస్తాడు" అని నాగార్జున అన్నారు. అఖిల్, భాగ్యశ్రీ భోర్సే హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'లెనిన్ '. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మురళీ కిషోర్ అబ్బూరు (నందు) దర్శకత్వంలో అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 10న విడుదల కానుంది. ఆదివారం తిరుపతిలో జరిగిన 'లెనిన్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నాగార్జున మాట్లాడుతూ-– "ప్రేమ కోసం యుద్ధాలు జరిగాయి. ప్రేమకోసం రాజ్యాలు కూలిపోయాయి. 'లెనిన్'లో కూడా ఒక ప్రేమకథ ఉంది. నందు ఈ సినిమా కథ చెప్పడానికి వచ్చినప్పుడు ఇది శ్రీరామపురంలో జరిగే కథ అన్నాడు. 'శ్రీరామపురం' అంటే మా నాన్నగారు పుట్టిన ఊరు (కృష్ణా జిల్లా). అయితే ఈ శ్రీరామపురం చిత్తూరు జిల్లాలో అని చెప్పాడు. కానీ శ్రీరామపురం అంటే నాకో సెంటిమెంట్. దీంతో నందును కథ చెప్పమన్నాను. నందు కథ చెప్పడం మొదలు పెట్టాడు. ఇందులో పాత్రలు డిఫరెంట్‌గా అనిపించాయి. 'లెనిన్' సెకండాఫ్‌లోని ట్విస్ట్‌లను ప్రేక్షకులు ఊహించలేరు. మా పార్ట్‌నర్ నాగవంశీకి ఈ సినిమాపై ఎంత కాన్ఫిడెన్స్ అంటే... ఏపీ అంతా అతనే డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాడు. మన అందరికీ దేవుడు ఆ వెంకటేశ్వరస్వామి. నాన్నగారు ఎప్పుడూ అంటుంటారు ఆయనకు దేవుడు మాత్రం ప్రేక్షక దేవుళ్ళు అని. సో... ఈ ప్రేక్షక దేవుళ్లకు చెబుతున్నాను. జూలై 10న వస్తున్నాం. మనవాడు కొడుతున్నాడు" అని అన్నారు. అఖిల్ మాట్లాడుతూ–– "లెనిన్'ఉద్దేశం ఒకటే. నేను మీ ఇంటివాడినైపోవాలి. మీ సీమ బిడ్డ మురళీకిషోర్ రెండేళ్ల క్రితం ఈ సినిమా కథ చెప్పారు. నేను చేయాలనుకున్న కథ ఇదే అనిపించింది" అన్నారు. "ఈ మూవీలో భారతి అనే పాత్ర చేశాను. ఈ సినిమా నా కెరీర్‌లో చాలా స్పెషల్" అన్నారు భాగ్యశ్రీ బోర్సే. "నాగేశ్వరరావుగారి మనవడు, నాగార్జునగారి అబ్బాయి అఖిల్ గోల్డెన్ స్పూన్ తో పుట్టాడు. పెద్ద కష్టపడలేదని అంటుంటారు. కానీ సోల్ ఆఫ్ లెనిన్ వచ్చినప్పట్నుంచి 'అఖిల్ ఫస్ట్ టైమ్ కష్టపడుతున్నట్లు కనిపిస్తుంది కదరా' అనేవాళ్లు. ఈ అభిప్రాయాన్ని జనాల్లోకి తీసుకుని వెళ్లేందుకు అఖిల్‌గారు ఎంత కష్టపడ్డారో మేం చూశాం. ఇది రెగ్యులర్ మాస్ మూవీ కాదు. రెండు మూడు చోట్ల ఆడియన్స్ సర్‌ప్రైజ్ అవుతారు. అలాంటి స్క్రీన్‌ప్లే రాశాడు నందు" అన్నారు నాగవంశీ. బ్రహ్మాజీ, సునీల్ మాట్లాడారు.

## ఫుల్ స్పీడ్‌లో రవితేజ.. 'ఇరుముడి' రిలీజ్‌కు ముందే కొత్త సినిమా, శ్రీవిష్ణుతో మల్టీస్టారర్?



మాస్ మహారాజా రవితేజ వరుస ప్రాజెక్ట్‌లతో దూసుకుపోతున్నారు. ఈ ఏడాది సంక్రాంతికి ప్రేక్షకులను అలరించిన ఆయన, ఇప్పుడు మరోసారి బిజీ షెడ్యూల్‌తో అభిమానులకు వరుస సినిమాలను అందించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం నటిస్తున్న ఆధ్యాత్మిక యాక్షన్ డ్రామా 'ఇరుముడి' చివరి దశ షూటింగ్‌లో ఉండగానే, మరో కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, 'రాజా రాజా చోర' ఫేమ్ దర్శకుడు హసిత్ గోలి దర్శకత్వంలో రవితేజ ఓ వినోదాత్మక చిత్రంలో నటించనున్నారని తెలుస్తోంది. ఈ సినిమాలో టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు కూడా కీలక పాత్రలో కనిపించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. వీశీజఱవం హసిత్ గోలి శైలికి తగ్గట్టుగా హాస్యం, వినూత్న కథనం ప్రధాన బలాలుగా ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు సమాచారం. ఈ నెలలో పూజా కార్యక్రమాలతో సినిమాను ప్రారంభించి, వచ్చే నెల నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌పై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉంటే, రవితేజ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఇరుముడి' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా భక్తి, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ అంశాల మేళవింపుగా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'ఇరుముడి కట్టు.. శబరిమల ఎక్కు' పాటకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

# అఖిల్ అక్కినేని 'లెనిన్' లో తారక్ రోల్ ఏంటీ.. హైప్ పెంచేస్తున్న నయా పోస్టర్



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని అఖిల్ లాంగ్ గ్యాప్ తర్వాత 'లెనిన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడని తెలిసిందే. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం జులై 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ లాంచ్ చేసిన కొత్తపోస్టర్ అభిమానులు, మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఈ మూవీలో జూనియర్ ఎన్టీఆర్ కూడా భాగం కాబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. అదెలా అంటే తాజా పోస్టర్‌లో టైగర్ లుక్‌తో పాటు లెనిన్ టైటిల్ లోగోను చూడొచ్చు. ఇంతకీ ఈ కొత్త పోస్టర్ వెనుకున్న సీక్రెట్ ఏంటంటే.. ఈ చిత్రానికి యంగ్ టైగర్, మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ అందించడమే కాకుండా సినిమా కథనాన్ని వివరించబోతున్నాడట. ఈ పోస్టర్‌తో సినిమాలో తారక్ రోల్ ఏంటనేది క్లారిటీ ఇచ్చేసినట్టేనని అర్థమవుతోంది. ఈ మూవీని అన్నపూర్ణ స్టూడియోస్‌తోపాటు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రంలో శివాజీ, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన లెనిన్ టైటిల్ గ్లింప్స్ మూవీ విలేజ్ బ్యాక్‌డ్రాప్ నేపథ్యంలో సాగనున్నట్టు హింట్ ఇచ్చేసింది. లెనిన్ పోస్ట్ థియాట్రికల్ రైట్స్‌ను పాపులర్ టెలివిజన్ నెట్‌వర్క్ జీ దక్కించుకుంది. జీ నెట్‌వర్క్ లెనిన్ మూవీ డిజిటల్, శాటిలైట్ రైట్స్‌ను దక్కించుకుంది. థియాట్రికల్ రన్ తర్వాత జీ5లో ప్రీమియర్ కానుంది. అంతేకాదు జీ తెలుగు, జీ సినిమాలులో టెలివిజన్ ప్రీమియర్ కానుంది. ఆయా ప్లాట్‌ఫాంలలో విడుదల తేదీలపై మేకర్స్ థియాట్రికల్ రిలీజ్ తర్వాత క్లారిటీ ఇవ్వనున్నారు.

## ఓటీటీలోకి వచ్చి రెండు రోజుల్లోనే మాయమైన 'సత్లుజ్'.. ఈ సినిమా వెనుక ఇంత పెద్ద కథ ఉందా?



సాధారణంగా ఒక సినిమా విడుదలకు ముందు ఎన్నో అడ్డంకులు ఎదుర్కొంటుంది. సెన్సార్ సమస్యలు, కోర్టు కేసులు, ఆర్థిక ఇబ్బందులు, టైటిల్ వివాదాలు వంటి కారణాలతో సినిమాలు వాయిదా పడటం కొత్త విషయం కాదు. అయితే ఓటీటీలో విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే స్ట్రీమింగ్‌ను నిలిపివేయడం మాత్రం అరుదుగా జరిగే పరిణామం. ఇప్పుడు పంజాబీ స్టార్ నటుడు, గాయకుడు దిల్జిత్ దొసాంజే ప్రధాన పాత్రలో నటించిన 'సత్లుజ్' సినిమా ఇదే కారణంగా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పంజాబ్‌కు చెందిన ప్రముఖ మానవ హక్కుల కార్యకర్త జస్వంత్ సింగ్ ఖల్రా జీవిత కథ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. 1990లలో పంజాబ్‌లో అదృశ్యమైన పలువురు వ్యక్తుల కేసులను పరిశోధించి కీలక ఆధారాలను వెలికితీసిన ఖల్రా, అనంతరం 1995లో హత్యకు గురయ్యారు. ఆయన జీవితంలో జరిగిన వాస్తవ సంఘటనలను ఆధారంగా తీసుకుని దర్శకుడు హనీ ట్రెహన్ ఈ చిత్రాన్ని రూపొందించారు. మొదట ఈ సినిమాకు 'ఘల్లుఘరా' అనే టైటిల్ ప్రకటించారు. అనంతరం దాన్ని 'పంజాబ్ 95'గా మార్చగా, చివరికి ఓటీటీ విడుదల సమయంలో 'సత్లుజ్' పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ సినిమా 2022లోనే పూర్తయినప్పటికీ విడుదల మాత్రం సాధ్యం కాలేదు. కారణం సెన్సార్ వివాదాలు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) మొదట కొన్ని హింసాత్మక సన్నివేశాలు, సంభాషణలు, టైటిల్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ 21 మార్పులు సూచించింది. నిర్మాతలు ఆ మార్పులు చేసిన తర్వాత మళ్లీ సెన్సార్‌కు వెళ్లగా, ఈసారి ఏకంగా 127 కట్స్ సూచించినట్లు సమాచారం. అంతటి మార్పులు చేస్తే సినిమా అసలు ఉద్దేశమే దెబ్బతింటుందని భావించిన చిత్రబృందం కోర్టును ఆశ్రయించింది. దీంతో సినిమా విడుదల మరింత ఆలస్యమైంది. థియేటర్లలో విడుదలకు మార్గం సుగమం కాకపోవడంతో, చిత్రబృందం ఎలాంటి హడావుడి లేకుండా జూలై 3న జీ5 (జుజు5) ఓటీటీ వేదికగా 'సత్లుజ్'ను విడుదల చేసింది. ఈ సందర్భంగా హీరో దిల్జిత్ దొసాంజే స్పందిస్తూ.. ఓటీటీలో విడుదలైనది పూర్తిస్థాయి ఒరిజినల్ వెర్షనేనని, ఒకవేళ కట్స్ చేసి విడుదల చేసి ఉంటే తాను ఆ సినిమాను ప్రమోట్ కూడా చేసేవాడిని కాదని స్పష్టం చేశారు. అయితే విడుదలైన రెండు రోజులకే భారతదేశంలో జీ5 ప్లాట్‌ఫామ్ నుంచి సినిమా కనిపించకుండా పోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. దీనిపై స్పందించిన జీ5 యాజమాన్యం.. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో సినిమాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని, చట్టపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత మళ్లీ అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశం ఉందని తెలిపింది. అయితే సినిమా తొలగింపుకు అసలు కారణం ఏమిటన్న విషయాన్ని మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. దీంతో సోషల్ మీడియాలో అనేక ఊహాగానాలు మొదలయ్యాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967